విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

. ౧౦౨౯౫౮

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ [illegible] ఆగష్టు ౧౭ వ తేది ౧౯౩౮ సోమవారము అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ { తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. } సంచిక ౫౭

ఫా. శ. ౧౩౪౭ — శ్రీ ధాత సం॥ శ్రావణ బ॥ ౩౦ సోమవారము. — ౧౧ మొహరు ౧౩౫౭ హి.

అఖిలభారత సంస్థానప్రజా మహాసభ

కరాచి సమావేశపు తీర్మానముల అర్థము

ఇటీవల కరాచిలో సమావేశమైన అఖిలభారత సంస్థానప్రజా మహాసభవారు ౧౯ జూలై ౧౯౩౮ నాడు మొత్తము ౨౦ తీర్మానములను ఆమోదించిరి

విషాద ప్రకటనము

(క) మొదటి తీర్మానములో రెండుభాగము లుగలవు. అందు మొదటిదానిలో శ్రీమతి కమలా నెహ్రూ, ప్రొఫెసర్ జి ఆర్ అభయంకర్ (ఈ మహాసభయొక్క జనరల్ సెక్రెటరీ), సర్ మోచర్ల రామచంద్రరావు (భారతసంస్థాన ప్రజల మొదటిమహాసభయొక్క అధ్యక్షుడు), శ్రీయుత అబ్బాస్ త్యాబ్జీ (బరోడా సంస్థానప్రజలకై శ్రమపడిరి)—వీరల మరణముచే సభవారికి కలిగినదుఃఖము వెల్లడించబడినది. మరియు మృతుల కుటుంబములలో మిగిలియున్న వారలకు సానుభూతి చెప్పబడినది.

(ఖ) ఈ రెండవభాగములో, ప్రొఫెసరు అభయంకరుగారి జ్ఞాపకార్థమైవిధోరణిక చిహ్నమును స్థాపించుటకై నలయాద్రవ్యము ను భయూకొన్నుచున్న "అభయంకర్ జ్ఞాపిక సంఘము"వారిని భారతసంస్థానప్రజలు తమశక్త్యానుసారము సహాయము చేయుటకై కోరబడిరి

సమాహారము

౨ తీర్మానము అఖిలభారత సమాఖ్యకుఁ బోల్చి ఫెడరేషనుగూర్చి మహాసభ అభిప్రాయమును తెల్పుచున్నది మహాసభ సత్యమైన అఖిలభారత సమాహారము. కాని ఇప్పుడు భారతరాజ్యాంగశాసనములో (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆక్టు) నున్నట్టి సమాహారము మాత్రము ఇష్టము కాదు ఇందుకుగల అనేక కారణములలో ఒకటేమనగా ఈశాసనప్రకారము సమాహారశాసనసభలో సంస్థానప్రజలకు మంచి ప్రతినిధులు ఉండరు అని. మరియు సమాహార న్యాయస్థానము ద్వారా ప్రతిపాదనకును అతిముఖ్యమైన హక్కులు సంరక్షింపబడవు. కాబట్టి ఈశాసనము ప్రకారము సమాహారమును తొలగించి, బ్రిటిషిండియాలోను భారతసంస్థానములలోను ప్రజలుకలిసి సమ్మతించిన సత్యమైన సమాహారమును స్థాపించుటకై చేయుదగిన ప్రతిప్రయత్నము నకును సంస్థానప్రజలు తోడ్పడగలరని తీర్మానము వాగ్దానము చేయబడినది

ప్రజాప్రతినిధి పరిషత్తు

3. మూడవ తీర్మానములో యావద్భారతదేశమునకును సమాహారపద్ధతిని ఒక రాజ్యాంగమును నిర్ణయించుటకై ఎప్పుడు గాని ప్రజాప్రతినిధిపరిషత్తు సమావేశ మగుచుండినప్పుడు, దానిలో సంస్థాన ప్రజల ప్రతినిధులు కూడ బ్రిటిషిండియా ప్రజల ప్రతినిధులతో సమానముగా అందు [illegible] స్థానములు కల్పించబడవలె నవి [illegible] అవసరము [illegible] మహాసభవారి దృఢవిశ్వాసము ప్రకటించబడినది.

[illegible] సందర్శనాసంఘము

[illegible]

ఆగను మహాసభవారు లక్నో సమావేశములో ఆమోదించిన ఒకతీర్మానములో ఒప్పుకొనినట్లు బ్రిటిషుఇండియాలోకంటె సంస్థానములలో పౌరస్వాతంత్ర్యమునకు అమాతము బుద్ధిపూర్వకముగా గాబట్టి, పౌరస్వాతంత్ర్య రక్షణసంఘమున్న తచ్చోట్లలన్నియును సంస్థానములలో జరుగు దుస్సహమైన కఠినవిధాన ప్రయోగ సందర్భములనన్నింటినిగూర్చి విపులముగా వార్తలను సంపాదించుటకును అందుండి వచ్చువిగిన విషయములను ప్రకటించుటకును, పౌరస్వాతంత్ర్యములకు వ్యతిరేకముగ ఉపయోగింపబడు కఠినచట్టముల నిర్మూలనకై తగినచర్యలను తీసికొనుటకును విశేషించి యత్నించవలెనని సూచించుచున్నారు

భావనగరు సంస్థానములో కఠిన విధానము

౫వ తీర్మానమిట్లున్నది —

౫ (క) ఈమహాసభవారు, భావనగరు ప్రజలు తమన్యాయమైన అవసరములను సాధించుకొనుటకై ధైర్య సాహసములతో చేసిన త్యాగములను నిక్కముగ ప్రశంసించుచు ప్రజల న్యాయసమ్మతములును శాంతములునైన చర్యలను అణచివేయుటకై సంస్థానాధికారులు ప్రయోగించుచున్న నిరంకుశమైన క్రూరకృత్యములను తీవ్రముగ ఖండించుచున్నారు

[ఖ] మరియు నిరాయుధులైన స్త్రీలును, శిశువులును చేరియున్న శాంతమునైన ఊరేగింపులమీదను, సభికులమీదను పలుమారు ప్రయోగింపబడిన లాఠిదెబ్బలనుగూర్చి ఈమహాసభవారు తమ ఏహ్యభావము ప్రకటించు బాధపడినవారలను అభినందించుచున్నారు

[గ] ౧౯౩౮ మార్చి నెల ౧౩వ తేదీన జరిగిన సంఘటనలపై ప్రభుత్వము నిష్పక్షపాతమైన విచారణ చేయవలెను. కొంతమంది ఇంకను జైళ్లలో మ్రగ్గుచుండుటచేతను అనేకులు గాయములనుభవించియుండుటచేతను ఈమహాసభవారు ఇప్పుడు వారిని విడుదల చేయుట ఎంతమాత్రము సమంజసముకాదని ప్రకటించుచు, గాయపడిన ప్రభువుగారు వ్యక్తులను అట్టి పరతులుగాని లేకుండ వెంటనే విడుదల చేయవలెనని ప్రార్థించుచున్నారు

౬. భావనగరులోని ఈకలుగుచున్న సంగతులను భారతకేసరి [ఇండియను సివిల్ లిబర్టీసు]యొక్క సెక్రెటరి ౧౯౩౮-లో ప్రకాశము విచారణచేయుటకు నియోగింపబడిన ప్రత్యేక [illegible] [illegible] [illegible]

ను సంగతి ఈమహాసభవారికి చాల ఆందోళన కలిగించినది. ఈవిధమైన ఏర్పాటు సకల న్యాయసూత్రములకును విరుద్ధములని ఈ మహాసభవారు నిరసించుచున్నారు

లోహారుసంస్థాన ఘోరములు

౭ లోహారుసంస్థానములో చేయబడిన అమానుష కార్యములసంగతి ఈమహాసభవారు విని భయకంపితులైనారు. ఆ క్రూరకార్యములచే సంస్థాన ప్రజలలో రెండుడజనులమంది ఏపాపమెరుగని వారల ప్రాణములుపోయినవి. ప్రజలెందరో కోటలను, ఈవిషయమైనిష్పక్షపాతమైన విచారణను ఇప్పించవలెను చక్రవర్తిగారి అధికారులు చేసిన కాపాడుట వారల నిర్లక్ష్యవైఖరిని నిరసించుచున్నారు. ఇట్టి వైఖరిపట్ల ఈమహాసభవారు తమ ఉగ్రమైన ఆగ్రహమును రికార్డు చేయుచున్నారు

(ఖ) సంస్థానాధికారుల చేతులలో బాధపడినవారలకును తుపాకులతో కాల్చి చంపబడిన మనుష్యుల కుటుంబములవారలకును ఈ మహాసభవారు తమ హృదయపూర్వకమగు సానుభూతిని వెల్లడించుచున్నారు

(గ) లోహారు బాధితులకు న్యాయమును సంపాదించుటకై ఇంకను ఇతరమార్గముల వెదయుటకు పంజాబులోని స్థానిక సంఘములతో కలిసి పనిచేయుటకు కార్యకారిణీ సంఘమువారికి అధికారమియ్యనైనది

ఝాబువా

౮ (క) ఈమహాసభవారు ఇటీవల ఝాబువా సంస్థానప్రజామహాసభవారు రాజ్యాంగ శాసనసభకై చేయు ఆందోళనను ఝాబువా ప్రభుత్వసభవారు [అణచివేయుటలో జరిగిన విషయములను వినినవారై చాల సంతప్తహృదయులై, గుంపులుగుంపులను అరెస్టుచేయుట, ఆ మహాసభలో చేరి పనిచేయు వారలను చాలా నుచేయుట, వ్యక్తుల ఆస్తులను [illegible] దర్బారుదాస జైనవిద్యాలయమును [illegible] మూసివేయుట-ఇట్టి కఠినవిధానమును నిందించుచున్నారు ఈమహాసభవారు పరిస్థితులనంతయును సమగ్రముగ ఆలోచించినతర్వాత, చక్రవర్తిగారి అధికారులు ప్రజల న్యాయమునైన కోరికలను మన్నించి, వారేర్పరచిన ఈప్రభుత్వసభయొక్క పరిపాలనమునుగూర్చి విచారించుటకు వీర్పరచవలెనని అభిప్రాయ పడుచున్నారు విలవనగా, ఈప్రభుత్వసభకై ప్రజలు బహిరంగముగా వెదకిపెట్టకోయుటలను వెల్లడించి యున్నాయి ప్రజలవిశ్వాసమునకుపాత్రమై ప్రజలకోరికలను సంతృప్తిపరచగల పరిపాలనను స్థాపించుటకై ఆటవిచారణ చేయుట అవసరము.

(ఖ) ఝాబువాప్రజలు చేయుచున్న ఆందోళనలో వారలకు సాధ్యమైన సహాయము చేయుటకై కార్యకారిణీసంఘమువారికి అధికారమియ్యనైనది

వ్యవసాయకుల అసంతృప్తి

భారతదేశీయ సంస్థానములలో వ్యవసాయకుల అతృప్తిగా నానాటికి హెచ్చుచున్నది ఇది ఇటీవల కాశ్మీరము, అల్వారు, సిక్కాము, లోహారు, సంస్థానములలో జరిగిన ఘోరములకు కారణమైనది. ఈవ్యవసాయసమస్యను శ్రద్ధతో పరిష్కరించవలసిన కాలము ఆసన్నమైనదని ఈమహాసభవారు నిర్ధారణగా అభిప్రాయపడుచున్నారు మరియు కొంతకాలమునుండి పొడగుచున్న ఈ పరిస్థితులను బాగుచేయుటకై వెంటనే ఈక్రింది మార్గమున గట్టిచర్యలను తీసికొనవలెనని ఈమహాసభవారు అభిప్రాయపడుచున్నారు.

(క) భూమిశిస్తురేట్లను అధికముగ నుండ నవసరమైనను తగ్గించుట

(ఖ) బ్రిటిషుఇండియాలో ఆదాయపుపన్ను ఏలెక్కన విధించబడుచున్నదో ఆప్రకారము వ్యవసాయకులనుండను న్యాయమైనపన్ను సిద్ధాంతములను అవలంబించుట.

(గ) ఇప్పుడు వ్యవసాయకులపై పడియున్న ఋణభారమును తగ్గించి తీర్చివేయుట

(ఘ) "జీవనకాల జీవన పరిస్థితులకు తగినట్లు భూమిశిస్తువిధానమును మరియు కౌళ్లు విధానమును మార్చి సంస్కరించుటకై వ్యవసాయకుల పరిస్థితులనుగూర్చి సంస్థానములు [illegible] విచారణ చేయుట

లక్నో కాంగ్రెసు తీర్మానము

పదవతీర్మానము సంస్థానప్రజలు తమకోరికలను సాధించుకొనుటకై సాగించు పోరాటములో ఇతరుల సహాయమును పొందువిషయమున మహాసభయొక్క వైఖరిని స్పష్టము చేయుచున్నది ఆ తీర్మానములోని అంశము లిట్లున్నవి.—

౧౦ (క) సంస్థానాధిపతులు అభిమానించు సమాహారరాజ్యాంగములో (ఫెడరల్ రాజ్యాంగములో) వారల నిరంకుశాధికారము చెక్కుచెదరక యుండును కాబట్టి సంస్థానములలో ఈనిరంకుశాధికార ప్రతాపముపోయి ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రతినిధులకు బాధ్యమైయుండు ప్రభుత్వము ఉండు పద్ధతి వచ్చువంతవరకు, ఆట్టిసమాహార రాజ్యాంగములో భారతదేశము ప్రజాయుక్త పరిపాలనపద్ధతిని సమీపింపజాలదనుట స్పష్టము కనుక ఈ మహాసభవారు బ్రిటిషిండియాలోని సంస్థలన్నింటిని ఆశ్యాచార ముతో కోరునదేమనగా, అవి సంస్థానము యొక్క ఇంటివ్యవహారములలో జోక్యము కల్పించుకొనరాదను పద్ధతినివదలి, సంస్థానములలో ప్రజలు ప్రజాస్వామిక పరిపాలన పద్ధతికై చేయు ఆందోళనలో చేతనైనంత సంపూర్ణ సహాయమును చేయవలయును

[ఖ] లక్నో కాంగ్రెసుమహాసభవారు ఆమోదించిన భారతసంస్థానవిషయకమగు తీర్మానము సంస్థానప్రజలకోరికలను తీర్చునందు పూర్వపు తీర్మానములకంటెను ఒకమెట్టు ముందుకువచ్చినదని గుర్తించుచున్నారు. కాని లక్నో తీర్మానము చాలదు సంతృప్తికరముకాదు, కొంతవరకు అసంబద్ధమునైయున్నది —

౧౦ వ పేజీ చూడుడు

నాకథ

ఇంటర్మీడియేటు పరీక్షలో ఇది నావాళ్ళన దిగ్విజయమైన దండయాత్ర అప్పుడే రిపబ్లిక్ సామచురో నివొచ్చి ఫస్టుగ్రేడ్లో జేగ్లీగిలేగ్డా యేమ రుగుండా రాములవారం పటము కన్పించింది వెంట నేపటువు తీసి, ముక్కలు ముక్కలు చేసి దాని తాలూకు మొలికలతో సహా కిటికీగుండా వీధిలోకి గిరవాటేశా. మావిదాంట్రా స్తోత్రము కాలుంటుండేది. చిన్నప్పటినుండే నాకు దేవుడూ దైవమూ అంటే అమితభక్తి. ప్రతిపూటాదేవుడిమీద భారంవేసే పరీక్షహాల్లోకి వెళ్ళుతుంటూ అటువంటి దేవుణ్ణి అన్నాళ్ళు పేపరుమీద ప్రప్రథమం "శ్రీరాములు" వ్రాయకుండా యేపనీ ఆరంభంచేసేవాణ్ణికాను ఈవారం పరీక్షముందు మరచి తప్పకుండా "శ్రీరాములు" పేరెత్తొద్దని ఘోరమైన వొట్టేసుకున్నా నాపోకిరీతనానికి ముందుకుమార్గములేనన్న పరీక్షకుపంపుతేగాని

తక్షణమే ఈ వెధవచదువూ పరీక్షలమీద పోకవిధమైన విరక్తిబుట్టింది జీవితంలో యింకెప్పుడూ వీటిజోలికి పోవద్దనుకున్నా ఇంకా యేమేమో ఊహాలన్నీ చెదరి పురుళ్ళు మెదడులో అటూయిటూ పరుగెత్తాయి ఈతాత్కాలిక వైరాగ్యంతో కొన్నిదినాలు గడిచాయి

ప్రపంచంలో బ్రతుకున్నప్పుడే యేదో నాపేరు సంపాదించుకునే పని చేసి కాని చచ్చేదిగాని నాపమ్మకం. నాకు కథలు డిటెక్టివ్ నవలలంటే చాలా ఆసక్తి ఈనాటివరకు పబ్లిషుఅయిన యేడిటెక్టివ్ నవలగాని నాదృష్టినుండి తప్పించుకుపోయినట్లు నాకుజ్ఞాపకంలేదు

నాలుగేళ్ళకు ముందు నాక్లాసుమేట్లుగావున్న వెర్రివెంగళప్పలంతా కవులై ఆయ్యారు కొందరు పద్యాలుకూడా వ్రాస్తున్నారట ప్రొద్దుగడవడానికి యే "వినోదనో" "ధంకా"నో రెండణాలు తగలేసి కొని అమాంతం అడ్వర్టయిజు మెంట్లతో సహా చదివేవాణ్ణి యేసం

లో నేనుపడ్డ కష్టాలన్నీ తఫ్సీలువారీగా మనవి చేసుకుంటే వినడానికి మీకేవినుగు పుట్టవచ్చు నేనుపరీక్షలో పడ్డపాట్లు చెప్పుకుంటే యెంత లాభమో దీనివిషయం చెవితెగూడా అంతే

నాకథ పబ్లిషుఅయ్యేదాక యెవరికీ చూయించవొద్దనుకున్నా మొదట కాని, నాసంతోషం నిలువనిచ్చిందిగాదు నా ముఖ్యస్నేహితుడికొక్కడికిమాత్రం వినిపించా వాడు నాకథవిని ఘట్టిగవుంద న్నాడు ఈసంగతి యెవరితో చెప్పొద్దని గట్టిగాచెప్పా

ఆరాత్రంతా కూర్చుండి నాకథంతా అచ్చు లాగ మంచికాగితాలమీద వొకవేపుమాత్రమే వ్రాసేశా

అప్పటికి ఆనెల ౧౨వ తేది. ౧౫వ తేదీలోపుగ నాకథ కార్యాలయంచేరితేగాని వాళ్లు ఈనెలసంచికలో పబ్లిషు చేసుకోరు భారతి సంపాదకుడికి మహావినయంగా "మహారాజ రాజశ్రీ" ఇత్యాదిసుబోధనలతో ఆరంభించి "నా యీ కథారత్నాన్ని ఈనెలసంచికలో తప్పకుండా వేసుకొమ్మని, సందర్భానుసారంగా బొమ్మలు [Illustrations]నిపుణుడగు Artist తో వ్రాయించి వేయమని, కథపైమీద నా పూర్తిపేరు పెద్దక్షరాల్లో వేయాలని, నాకథ పబ్లిషుఅయినసంచికలు అర్ధమవడానికి అరడజను కుతకుక్కవకొకుండా నాకొకడ, రిజిష్టరుచేసిపంపమని ఇంకా కొన్ని అత్యవసరమైన సూచనల్తో వుత్తరంపూర్తి చేసి Reply కని వొకటిరెండణాలస్టాంపులుపెడితే యివ్వదేమోఅని నాలుగణాలవి కవర్లోపెట్టి రిజిష్టరుపోస్టుద్వారా పంపా మూడోరోజే Receipt (రసీదు) వొచ్చింది

నాతొందరా కలవరపాటూ అదీచూచి ప్రతిరోజువెధవన్నా నాకథవూరేటే అడగడం ఆవెధవ అనుకున్నంతపని చేశాడు అప్పుడే ఈసం

వ్యాసం అరతికి విషసుప్రట్టింగ్గఖాలేదు గాని చివరకుమాత్రం వో శ్లేష్మీ సలహా చెప్పాడు నావెనుకటికథకు దానికొలందొచ్చిందాకా వాదగ్గిరే భద్రంగా దాచిపెట్టి, ఇప్పటి ఈ దిపావళి నాటకమంతా వున్నదున్నట్లు వొకకథకింద వ్రాసి గోలకొండకిచ్చుకొమ్మన్నాడు నాకు కూడా అదే గత్యంతరం అనిపించి యేమైనాగాని అని సాహసించా కాని మాళ్ళోళ్ళకొరిషగా వారెల్లా గడతేరుస్తారో

[ఈకథకు నాయకుడే ప్రధానం, ఇందేవ్యక్తికిగాని సంబంధంలేదు]

బి. వి. రామారావు గారు, బి. ఏ., ఎల్ ఎల్ బి.

చివరలోచూచినా వొకటో ఆరో నాక్లా సుమేటువాసవాలు వ్రాసినకథలు తప్పకుండా కన్పించేవి వాటిని చదువొద్దన్నంత కోపంవచ్చేది గాని తువకు వీడి తెలివితేటలెల్లావున్నాయో చూతామని చదివేవాణ్ణి

నిన్న మొన్నటి పసవాలు సుమాత్రపు కథలు వ్రాసి పెద్దక్షరాల్లో పేపర్లకెక్కుతారు. ఈ పాటి చిల్లరకథలు వ్రాయడం నాచేతమాత్రం కాదూ? అపుడియు "విశేషమేం" టోకాని తప్పకుండా వొకకథవ్రాసి పెధవ ఈచిల్లరపత్రికలకన్నా భారతికేపంపుదామని దృఢనిశ్చయంచేసుకున్నా

తెల్లవారే నాప్రథమ కథా రచనప్రారంభానికి మంచిరోజుగా కన్పించింది శుభం అంటూ ఆరంభించడానికి ముందుమంచి స్ఫూర్తిలో వుండడానికి హోటలుకెళ్ళి వొకగరం దోసె కప్పునరస్పెషలుకాఫీ కొట్టేసి, మహాలాక్షీఫేసుకొని సీజను -ంటించా అనుకున్నట్లు అమాంతంగా నావ్రాయబోయే కథకు వో చక్కని స్టార్టుదట్టింది రెండోదిఅంటించి కాగితంమీద అలవాటుప్రకారం పొరపాటువల న శ్రీరాములువ్రాసి పరిపూర్ణంగా జ్ఞాపకంరాగానే ఆపేసుకొట్టేసి అంతటితో తృప్తికలగక, ఆకాగితం అమాంతం తెంచించి పూర్వము నా "శ్రీరాము"లపటం చేసినట్లే దీన్నికూడా వాతేసి, రెండోకాగితంమీద మళ్లీపొరపాటువలన దేవుడూ దైవంపేర్లేమీ పడకుండాచేతికి తాకీదుచేసి కథారంభించా. యెట్లాగో వారం రోజులు రాత్రీపగలనక ప్రయాసపడి యెనిమిదోరోజు సాయంత్రం నాలుగుగంటలు ౫౬ నిముషాలకి నాకథపూర్తిచేశా. దీనిరచన

గతంతా Broadcast (బ్రాడ్ కాస్టు) చేశాడే యేమనుకొనిన యిప్పుడేమిలాభం. అని ప్రతివాడితో యేదోజవాబు చెప్తుతూ దాటేశా నాకథ అంతబాగుండబట్టే నన్నిళ్లాలిళ్లు ఏడిపించుమని పికొక్కటింటున్నారుకొంటోళ్లు-నిజమే పరిబాపుందంటూ పరీక్షకుమల్లే దీనిక్కూడ దేవుడిభారం వేశానామరి అప్పటైన కాగితంమీద వుందనిచ్చానా

పదిహేనురోజులైంది కార్యాలయంనుండి యేమీ జవాబురాలేదు కథవాళ్లువేసుకోకుంటె తిరిగిపంపమనికూడా వ్రాశానుగాను తప్పకుండా వేసుకుంటారనేగా నానమ్మకం యేమైనాగాని అని రెండోరోజే కార్యాలయానికి వుత్తరంవ్రాశా వేసుకుంటే, నా నిబంధనలప్రకారం వొచ్చే సంచికలో వేసికొమ్మని లేదా తక్షణమే నాకథ నాకు Return [వాపసు] చేయమని ఈమారుకూడా కొన్నిస్టాంపులు రవానా చేశానులెండి నాపెద్దమనిషితనం వాండ్లకి బోధపడాలని అయిదోరోజే ఒక పెద్దకవరులో భద్రంగాపెట్టి నాకథ నాకుపంపారు దానిలో శ్రీముఖంకూడా "Returned with thanks మీ శ్రమప్పుడా అయినందుకు చాలావిచారము" విప్పిచూస్తే కాగితాలన్నీ చక్కగా నెగరకుండా వున్నవి ఆసలు వాళ్లుదీన్ని చదివిచూచిన పాపాన్నైనా పోలేదేమో

స్వభావంగా నేను చాలా అల్పసంతోషిని లెండి. అప్పట్లో తిరిగి నాకథ నన్ను క్షేమంగా చేరుకున్నందుకే తృప్తిపడాల్సివొచ్చింది.

ఈనాటాథంతా అమాంతంగా వో మ్యుత్య స్నేహితుడితో మొరపెట్టుకొన్నా. వాడీర్యా



పితంతూద్వాహ శాసనము

ఆస్తి హక్కుల విషయములో భిన్నాభిప్రాయములు

వితంతు వివాహము ప్రవేశపెట్టబడినవాటినుండి సనాతనుల పక్షమువారికిని సంస్కారాభిలాషులకును వివాదము జరిగినది. గోలకొండపత్రికయందు ఇట్టివిషయములు అప్పుడప్పుడు ప్రకటించుచుండెను. అపుడు ఆశాసనము శాసనసభచే అంగీకరించబడినట్లు పత్రికలో ప్రకటింపబడినది. కాని ఉభయపక్షములవారికిని వివాహవిషయమై వివాదము లేకున్నను ఆస్తివిషయములో భిన్నాభిప్రాయము లేర్పడియున్నవి.

చనిపోయినభర్త ఆస్తిలో వివాహమాడిన విధవకు హక్కు నశించునదియు, ఆమె మరలవివాహమైనను వారసునిగకుండ విషయమున కే పూర్వభర్త వారసులకీయబడునదియు, ఆమె స్వంతఆస్తిలో గాని స్త్రీధనములో గాని ఆమెకు హక్కు ఉన్నదియు సనాతనులవాదన. స్త్రీధనములో హక్కు నశించినదనియు, ఈ శాసనము వలన స్త్రీధనమునకు ఎట్టిబాధయులేదనియు భార్యకు పూర్వభర్త ఆస్తి హక్కు నశించునుకాని పునర్వివాహము వేరు హక్కుకలిగి యుండుననియు సంస్కర్తలవాదన.

[illegible] మైనువి వ్యక్తిలోకము పని చేయుచున్న శ్రీయుత [illegible] మాడపాటి హనుమంతరావుపంతులు గారును, పండిత [illegible] రావు గారును, [illegible] వేంకటేశ్వరరావు [illegible] గారును ఉన్నారు. [illegible] [illegible] విషయమును విమర్శించి [illegible] వితంతువుల [illegible] మరల వివాహమాడిన [illegible] పూర్వభర్త వారసులకు హక్కు [illegible] అయినను [illegible] విధానమును [illegible] [illegible] వివాదమును [illegible] [illegible] విన్నవించుకొనుచు

ఇట్లు [illegible]
[illegible]
[illegible] పేట



గ్రామ సమాచారములు

దొంగ ఫకీరు

(విలేఖరి)

సికింద్రాబాదు ౧౦-౫-౧౯ తేది.

భువనగిరితాలూకాలోచేరి, భువనగిరికి సుమారు ౬ మైళ్ళదూరమందుగల రాయిపల్లి అను గ్రామమున సుమారు మూడు మాసముల క్రితము నలుగురుఫకీర్లు అరుదెంచి, అందులో ఒకనిజాంపురము, ఇతరులు గ్రామవాసియనియు, సుమారు యిరువదివత్సరములుగా మావెంట నున్నాడనియు, యీ గ్రామముననే యుండగలవని చెప్పినందున యిక్కడ విడిది చేసియున్నారనియు కొందరితో చెప్పి మసీదు వెళ్ళిపోయిరి. ఇక్కడ దినమంతయు ఫకీరుసాహెబుగారు మసీదులో నివాసమేర్పరచుకొని రాత్రిళ్ళు యెక్కడనో పరుండుచుండెడువాడట. కొందరు రాత్రిళ్లు ఫీవు యెచటనుందువని యడుగగా తపమాచరించుటకని బదులుచెప్పెనట. ఒకనికి దసుబాధ చాలయుండుట చేసకీరుసాహెబుగారు భస్మము మంత్రించియిచ్చిరట. దగ్గునివృత్తించుటచే గ్రామవాసులకు యీతనిపై చాలనమ్మకముకలిగినది. ఆగ్రామములో మసీదువద్ద మున్సిపునకు [illegible] సాహెబుగారి తావీజు లేనివాడు లేకపోయెనట. సాహెబుగారు తాను మదీనాకు మార్గమునకు నిద్యకష్టపడుచున్నట్లు చెప్పుచుండెడివాడుట. సుమారొకమాసము క్రితము గ్రామపటేలు అనిపెట్టి రాజిరెడ్డిగారిని [illegible] కేస, విగ్రహములు గ్రామసంబంధము గలవనియు, నేను వజ్రములుచేసెదననియు ఒకరూపాయి అయినను మాటలచెప్పి మాటనమ్మించి, వాల్లెలకొకసారి పూజింపుచుండెను. పూజించినచోటనే కొంతమంది ఫలము పోయినవెందనిరియు [illegible] పూజలుచేసినవెంటనే రూపాయిలు కనిపించునని [illegible] చూపించి, మీయింటిలో బంగారమంతయు పొటకలో పెట్టి పూజించినబెట్టించువినియు, అప్పించి నవెంటనే అవాయికుచ్చలు చేయుదునీఁగెను. నాలుగునారులు ఫకీరుసాహెబుగారు పూజించి యొకరికి యీవిషయము తెలుపబడదనియు తెలిపినచో బంగారమంతయు రాళ్ళగునని యుచెప్పెనట. ఆయదవసారి బంగారమంతయు

వేములవాడలో కలరాతగ్గుట

[విలేఖరి]

సిరిసిల్ల ౩౧-౧౦-౪౫ —

వేములవాడలో కలరావలన ౧౦౦౧౫ జనులు చనిపోయినారు. పశువులుగూడ చనిపోయి యున్నవి. ఇప్పటిప్పుడు తక్కువయిన్నది. దైవకృపచే అప్పుడప్పుడు జాడలు కురియుచున్నవి. అలికిన కలిదేశములు ప్రదేశమువలన కొట్టుకపోయినవి కొన్ని ఇండ్లుకూడ ఆపాయము కలిగెను. ఇంకా యీమాసోయని జనులు భయపడుచున్నారు. ౫-౧౦ సంవత్సరములనుండి ఇట్టివర్షములు కురియలేదనుచున్నారు. ఈ గ్రామములో సత్యాశివపాఠశాలగలదు. సుమారు ౧౫౦ మందవిద్యార్థులుగలరు. ౫-ఉగురుపాధ్యాయులు ఇందులో వ్యవసాయపనులు, వడ్రంగిపనులు, చిత్రపటములు వ్రాయుట, గణపతి వాద్యము మొదలగు కళలు నేర్పబడును. ఇక్కడి శ్రీవారయాంధ్రభాషానిలయములో సుమారు ౫౦౦ గ్రంథములుగలవు. ఈ గ్రంథాలయమునకు ఉల్లాసములు కొనుపునాలకొన్ని పుస్తకములు యిచ్చినారు. యీదే మలవాడిగారి [illegible] ఆర్థికసహాయమున కొన్ని పత్రికలు వచ్చుచుండును. ఈ గ్రంథాలయమునకు చందాదారులు ఎక్కువలేనందున కొద్దిస్థితిలో ఉన్నది. గ్రంథాలయము పగలు ౨ గంటలనుండి ౫ గంటలవరకు తెరచియుండును. ప్రతిదినము ౧౦-౧౫ మంది వచ్చుచుందురు.

కొన్నాళ్ళ నేను కాశీపేటకు పోయివచ్చెదనని కోమటితో చెప్పి వెడలెను. కోమటి పదిదినముల వరకు చూచి పేటకు తాళము తెరచిచూడగా అందొకటిరాళ్లున్నవి. వెంటనే కోమటి తెల్లబోయెను. ఫకీరుసాహెబు ఈ గ్రామమున అనుమానము కారకుడై అనుమానింపబడినవాడు పనిముట్లుకొనిపోయెను. ఆ గ్రామమునకు సమీపమునకలమిత్తరువారు అను గ్రామమునందున్న. భువనగిరిలో ఉన్నప్పుడు యిట్లే మోసముచేసెనట. ఇంతవరకు సమాచారము తెలియలేదు. వీరిల్లరు పోలీసువారలకు తెలిపినట్లును పోలీసువారు జాడదీయుచున్నట్లు తెలియుచున్నది. యీ ఫకీరుబు యింక యెన్నిచోట్ల మోసము జరిపిరో తెలియుటలేదు. మొత్తము అపహరించిన నగలవిలువ రూ ౧౫౦౦వేలని అనుకొనుచున్నారు.

పాల్వంచ పుణ్యస్థానములో కలరా

(విలేఖరి)

రుద్రంకోట ౨౬-౧౧-౪౫

పాల్వంచ తాలూకా రేపాకగొమ్మ గ్రామములో నేటికి ౩-౪ రోజులనుంచి కలరా యేర్పడి ప్రజలు భయమును చెందుచుండగా విన్నవించగా మ హా యం. శితారామరావు దమ్ముపేట పోలీసు సబుయిన్స్పెక్టరుగారు స్వయముగా ఆ గ్రామము వెళ్లి వ్యాధిగ్రస్తులను ముట్టుకొనిచూచి మందులుయిచ్చి చికిత్స చేసినారు. మరియు యీ ప్రాంతమునకు సంస్థానం డాక్టరుసాహెబుగారిని రప్పించుటకు ప్రాపియున్నారు. వీరు ఇట్టియేర్పాటులచేసేగాక సేవమునకు వెళ్లి చేయుటలో మిగుల సమర్థులని ప్రభుత్వము వారు అనేకసారులు గొప్పగొప్ప బహుమతులు యిచ్చియున్నారు. వీరు చాలకాలముగా పనిచేయు అంచనా పని చేయు పోలీసు ఉద్యోగులలో వీరొకరు. వీరిపత్రికను వల్ల త్వరలో డాక్టరుగారి ప్రాంతమునకు వచ్చి జనులకు కలరాభీతి లేకుండా చేయుదురని ఆశించుచున్నాము.

శిలిగం జగన్నాథం
రుద్రంకోట

మొగిలిగిద్దలో కృష్ణజయంతి

[విలేఖరి]

మహబూబునగరము, ౨౬-౧౧-౪౫—

మొగలిగిద్ద షర్గతాలూకాలో చేరినది. ఈ గ్రామములో ఈ భాద్రపదమాసపు శ్రావణమాసం [illegible] దినమున కొందరు వైశ్యపోరగులపక్షమున అంకారపు శంకరయ్యగారి యింటిలో పండిత కృష్ణమూర్తి గారి యాధిపత్యమున శ్రీకృష్ణజయంతి వైభవముగా జరుపబడెను. గీతాపారాయణము భాగవతపురాణము భజన పేకాటలు కొనదము గొలుగుపుట్ట జరుపబడెను. పండిత కృష్ణమూర్తి గారు భజన భక్తిరసపూరితముగా యుండెను. భజనకునుమ్మట యమ. రాజేశ్వరరావు యాదవమయ్య క్యా రాముల్గారలు శ్రీకృష్ణజననము, గీతనుగురించి ఉపన్యసించిరి.

చేతిపనులప్రదర్శన

మౌల్వీ మహమ్మదు బాహురోద్దీన్ సాహెబు పర్తి మరియు కల్వకుర్తి తాలూకాల విద్యాశాఖ ఇన్స్పెక్టరుగారు స్కూళ్ళల పరీక్షలనిమిత్తము కొలువునకు వెళ్ళియుండిరి. పరీక్షలనటుపైనమ్మట కె. లక్ష్మమ్మ పంతులమ్మగారు శిల్పన చేతిపనులనుచూచు చాలఆనందించిరి.



ఆదర్శకమైన వైశ్య వితంతు వివాహము

(స్వ వి)

హుజూర్నగరు ౪-౧౧-౧౯౩౬

శ్రీధాతనామ సంవత్సర శ్రావణ బ॥౧౫ శుక్రవారము వుదయము ౧౦½గంటలకు నల్లగొండ జిల్లా అయిటిపాముల దేవాలయమునందు చి॥ నూనె రామయ్యగారికిని చి॥ల॥ పొడికంటి లక్ష్మిబాయికిని మహోత్సవముగ వివాహము జరిగినది. వరునివయస్సు ౨౫ సంవత్సరములు. వైద్యవృత్తి గలవారు. వధువుయొక్క వయస్సు ౧౬ సంవత్సరములు, వుభయులును యీగ్రామవాసులే. వధువుయొక్క తండ్రి గతించినందున వితంతూద్వాహాభిమానులును, యచవెల్లి వాస్తవ్యులును నగు శ్రీయుత గంధము రామయ్య దంపతులు కన్యాదాతలుగనుండిరి. యాచవరం గ్రామ పౌరోహితులును, సంస్కరణాభిలాషులునునగు బ్రహ్మశ్రీ సన్నిధానము లక్ష్మినరసయ్యగారు యాజ్ఞీకులుగానుండి వివాహకార్యము జరిపిరి. దేవాలయమున రంగు కాగితముల తోరణములును, "భ్రూణహత్యాదిపాతకముల నివారించునది వితంతువివాహమే" "నిజాంరాష్ట్రములో బాలవితంతువులు ౨౯౮౬౫" "రావు బహద్దూరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు సజీవులు" ఇద్యాదిభాషితములు అని వ్రాయబడిన పలకలును కట్టబడియుండెను. వధూవరులు వేర్వేరుగా పల్లకియందు కూర్చొని మంగళవాయిద్యములు మ్రోగుచుండ దేవాలయమునకు వచ్చిరి. దేవాలయప్రాకారములోపలను జనులు క్రిక్కిరిసియుండిరి. వివాహపూరకుల యాహ్వానము స్వీకరించి నల్లగొండనుంచి ప్రత్యేకముగ మోటారుపై తెలుగు వైశ్యులును, నల్లగొండ జిల్లాలో వైశ్యకుల ధర్మ విజ్ఞానమునందు పేరువహించిన కట్టంగూరు గ్రామములోని శ్రీయుత యిల్లెందుల ముకుందయ్యగారు యితర వైశ్యులెల్లరును సూర్యాపేటనుంచి శ్రీయుతులు లాభిశెట్టి లింగన్నగుప్తగారు యీమధ్యనే వితంతువివాహము చేసికొనిన వోరుగంటి సత్యనారాయణగారు, భోవగిరి సోదర పుత్రులును మొదలగు యేడుగురున్ను, చుట్టుపట్లు గ్రామాదులనుంచి రమారమి ౩౦మంది వైశ్యులును, అయిటిపాముల గ్రామాధికారులును, రైతుబృందమువారును వివాహమునకు విచ్చేసిరి. మరియు కట్టంగూరు దేశముఖుగారు మహమ్మదీయులయ్యును, వృద్ధులయ్యును అభిమానించి విచ్చేసిరి. నల్లగొండనుంచి శ్రీయుతులు పులిజాల వెంకటరంగారావు వకీలుగారు, యం నారాయణరెడ్డి వకీలుగారు, బోయినేపల్లి వెంకట్రామనరసింహారావు వకీలుగారు, ఆంధ్ర ప్రచారకులగు దేపాక లక్ష్మినరసింహాచార్యులుగారు కనకయ్య గుప్తేదారు మొదలగువారు రెండు మోటారులతో విచ్చేసిరి. వివాహము సక్రమముగా ౧౨ గంటలకు పూర్తియైనది. అనంతరము లాభిశెట్టి లింగన్నగుప్తగారు వితంతువివాహముల నామోదించు శాస్త్ర ప్రమాణములను, అవతారపురుషుడగు గాంధిమహాత్ముని యభిప్రాయమును చదివి సభవారికి విశదీకరించిరి. పిమ్మట స్వగ్రామ, పరగ్రామములనుంచి విచ్చేసిన వైశ్యులందరును కనుపించి పిండివంటలయుక్తముగ వరునియింటియందు విందారగించిరి. మొత్తము వైశ్యులసంఖ్య వకవందకు మించియుండును. గ్రామములోని వైశ్యులందరియిండ్ల స్త్రీపురుషబాలాదులు విందుకు విచ్చేసిరి. ఇతరగ్రామాదులనుంచి విచ్చేసిన వైశ్యేతర ప్రముఖులు అల్పాహారవిందు జేసిరి. సాయంత్రమునకు అన్యగ్రామాదులనుంచి విచ్చేసినవారెల్లరును స్వస్థానములకు వెళ్ళిరి. అయిటిపాముల గ్రామగృహసంఖ్య రమారమి ౫౦౦ వైశ్యుల గృహసంఖ్య ౨౨. ఈవివాహము గ్రామ వైశ్యులందరియొక్కయు గ్రామాధికారులయొక్కయు, రైతుబృందము యొక్కయు యామోద, సహాయములచేత మహోత్సవముగ జరిగినది. ప్రతిమాలపక్షము యెంతమాత్రము కనుపించదయ్యె. అప్పటప్పుడు జరుగు వితంతువివాహములకు స్వగ్రామములో కొందరైన ప్రతికూలురుండుటయు, సాధారణము మూలమువల్లను భాగుండుటయు, యొక్కగ కులముకే భారము వహించుటయు జరుగుచుండునుకాని యీవివాహమున కట్టిలోపము లేవియును లేక సామాన్యవివాహములవలెనే జరిగినది. భారతదేశమందు వితంతూద్వాహచర్య మొలకెత్తినప్పటినుంచి గ్రామస్థులందరి యామోదముతో జరిగిన వితంతూద్వాహ మిదే ప్రథమమాయని యనిపించుచున్నది. తెలంగాణా ప్రాంతములో నల్లగొండ జిల్లాలో మరికొన్ని వివాహములు జరుగునట్లు ఈ వివాహసమయముననే నిశ్చయింపబడినవి. ఇట్టి యాదర్శకవివాహము జరిగించిన అయిటిపాముల గ్రామస్థులు ధన్యులు. భగవంతుడు యీనూతన దంపతులకు సకలశుభములొసంగి ముమ్మందు యీదంపతులచేతిమీదుగ పెక్కు వితంతుద్వాహము జరుగునట్లాశీర్వదించుగాక!

గోల్కొండ కవులసంచిక

చందాదారులకు	వెల	రు	౧-౦-౦
ఇతరులకు	,,	,,	౨-౦-౦

మహబూబునగర్ తాలూకా పాఠశాలల వార్తలు

[విలేఖరి]

మహబూబునగర్, ౮-౧౧-౩౫ —

మహబూబునగర్ తాలూకాలోని మూసాపేట గ్రామములో ప్రాథమిక బాలుర పాఠశాల గలదు. అందులో ౪వ తరగతివరకు విద్య తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో జరుగుచున్నది. ఉపాధ్యాయులు బాలుర లెక్కకు ౪-౫ నుండి ఉన్నారు కాని తేది ౧-౧౧-౩౫ ఫసలినుంచి ఒక ఉపాధ్యాయులవారు తక్కువైయున్నారని వార్త తెలియుచున్నది. అనగా బాలురసంఖ్యనుబట్టి యింకొక ఉపాధ్యాయులవారు అధికము కావలెనని గ్రామస్థులకోరిక.

బాదేపల్లిలో ఆంధ్ర బాలికల పాఠశాల తేది ౧-౧౧-౩౫ ఫసలినుంచి ప్రారంభించి యున్నట్లు తెలియుచున్నది.

మక్తల్ తాలూకాలోని ధర్ వాడలో తేది ౧-౧౧-౩౫ ఫసలినుంచి ఉర్దూ బాలికల పాఠశాల ప్రారంభమగునని తెలియుచున్నది.

అగ్నిప్రమాదము

(విలేఖరి)

బీబీనగరము ౧౨-౧౦-౧౯౩౬

బీబీనగర గ్రామములో ౧౧-౧౦-౧౯౩౬ రాత్రి ౧౧ గం॥ లకు సుప్రసిద్ధ వర్తకుని గృహము తగులబడెను. యింటివారలు దీర్ఘనిద్ర జెందుచుండిరి. పురవాసులుగాంచి అల్లరిచేయగా గృహము వారు మేల్కాంచి ఒకటిన్నరగంటల వరకు చల్లార్చిరి. ౩౦౦౦ల రూపాయిల నష్టమని అంచనావేసిరి.

నూతన విద్యావసతిగృహ ప్రవేశము

[విలేఖరి]

తుంగతుర్తి ౪-౧౧-౩౫

ఇది నల్లగొండ తాలూకాలో చేరిన గ్రామము. ఇక్కడ లోకల్ ఫండు పాఠశాల పేరుపొందియున్నది. దీనికి ఇక్కడి దేశముఖు అగు మండడి పాపిరెడ్డిగారు క్రొత్త విద్యార్థివసతిగృహము నిర్మించిరి. తద్గృహప్రవేశము మహావైభవముతో జరిగినది. బాలురు, ఉపాధ్యాయులు కావ్యములతో ఊరేగుచు, వివిధవర్ణపతాకములతో అలంకృతమైయున్న ఆ గృహమునకు వచ్చి ప్రవేశించిన పిమ్మట సభజరిగెను. గ్రామోపాధ్యాయులగు మౌల్వీ షేకు ఇమాంగారు అధ్యక్షునిగ మౌల్వీ అబ్దుల్ గని (వాజిర్ ఖాలీ మాత్) గారిపేరును ప్రతిపాదించిరి. ప్రతిపాదనను పలువురు ఉపాధ్యాయులు బలపరచిరి. అధ్యక్షులు పీఠమెక్కి తమ ఉపన్యాసము గావించిన పిమ్మట మౌల్వీ షేకు ఇమాంగారు పాఠశాలాభివృద్ధిని క్రమణికను చదివిరి. పిమ్మట చెలుకపల్లి అధ్యక్షోపాధ్యాయులగు లక్ష్మీనృసింహరాజుగారు పలువురు రాజుల కాలములో ప్రపంచాభివృద్ధిని వర్ణించి, విద్యయొక్క అవసరమును నిరూపించిరి. చెలుకపల్లి ప్రధానోపాధ్యాయులగు అప్పారాజుగారు "పల్లెటూరివిద్య, ఆరోగ్యము, నిజాం ప్రభువుగారి కాలములో విద్యాభివృద్ధి" అను విషయమును గూర్చి ఉపన్యసించిరి. లక్ష్మీనృసింహాచార్యుల వారు [చెలుకపల్లి] సత్యప్రహ్లాద కథారూపమున నీతిబోధచేసిరి. అధ్యక్షులవారు తెలుగుభాషలో విద్యాభ్యసన విధానమునుగురించి విపులముగ ఉపన్యసించిరి. మౌల్వీ షేకు ఇమాంగారును తెలుగులోనే స్వాగత కృతజ్ఞతలు తెల్పిరి.

ఖాన్గీ బాడుగ మోటర్ల ఛార్జీలలో తగ్గింపు

సికింద్రాబాదు హైద్రాబాదులకు నడుపబడుచున్న ఖాన్గీ బాడుగ మోటర్లు యికమీదట ప్రతి అయిదు నిమిషములకు ఒకటి బయలుదేరి బాగుమాహీ అఫ్జలుఖానమీదుగా రాష్ట్రగంజు, [సికింద్రాబాదు] వరకు వెళ్లును. అఫ్జలుఖానా నుండి రెసిడెన్సీవరకు రు ౦-౧-౬లు, నాంపల్లి వరకు రు ౦-౧-౦ మరియు రాష్ట్రగంజువరకు రు ౦-౧-౬ ఛార్జీలుండునని తెలియుచున్నది.

కీ॥ శే॥ శ్రీనరహరినరసయ్యగారు

శ్రీ నరహరినరసయ్యగారు చ[illegible] మెహరు ౧౩౪౫ఫ శనివారము ఉదయము ౫ గంటలకు ఆకస్మిక మరణమొందిరి. దక్షిణ హైదరాబాదు రెడ్డిజనసంఘమువారు శ్రీరాజా బహద్దరు వేంకటరామారెడ్డి ఓ బి యి గారి యాధిపత్యమున ౫వ మెహరు ౧౩౪౫ఫ సోమవారము సాయంత్రము రెడ్డివిద్యార్థి వసతిగృహమందు సంస్మరణ సభ గావించిరి. శ్రీయుతులు పి. శ్రీనరసారెడ్డి, పి. వి. నరసింహారెడ్డి, రావి నారాయణరెడ్డిగారలు, మరియు అధ్యక్షులు కీర్తిశేషులైనవారి జీవిత గుణగణములగురించి మాట్లాడి యీ క్రింది తీర్మానమును ఆమోదించిరి.

"దక్షిణ హైదరాబాదు రెడ్డిజనసంఘ సభ్యులు, మరియు రెడ్డివసతిగృహపు విద్యార్థులైన మేము సదరు సంఘజీవిత సభ్యులగు శ్రీనరహరినరసయ్యగారి యకాలమరణమునకు హృదయపూర్వకముగ చింతిల్లుచు వారియాత్మశాంతికై మరియు వారికుటుంబ దుఃఖనివారణకై భగవంతుని ప్రార్థించుచున్నాము."

స్థానికవార్తలు

నాంపల్లి ప్రభుత్వగృహముల అమ్మకము

ప్రభుత్వము వారిద్రవ్యముతో కట్టించబడిన బాడుగఇండ్లను అమ్ము విధానమునకు ప్రభువుగారి అనుజ్ఞ అయినటుల తెలిసియున్నదిగదా! ఇప్పుడు ఆవిధానము అమలులోనికి రాగలదని తెలియుచున్నది.

నిబంధనలు

ఈపద్ధతి ప్రస్తుతము ఒక నాంపల్లివరకే చెంది యున్నది. ఇంటివెలఆసలు మొత్తము ౨౦ ఏండ్లలో చెల్లించవలసియుండును, ఈమొత్తములో వడ్డీకూడా చేరియుండును. ఇప్పటివరకు ఈవార్తలు వివరమాత్రమే అయియున్నవి. కొనిత్వరలో నగరాభివృద్ధిశాఖవారు విపులముగా ప్రకటనచేయుదురని తెలియుచున్నది.

ప్రస్తుతము ఇండ్లు కట్టబడియున్న స్థలముల వెల, కట్టడములకు వ్యయమైనడబ్బు, ఇవన్నియు కలిపి అందులో నూటికి రు.౫ ల వంతున వడ్డీగా కలిపి ఆఇంటియొక్కధరనియమింతురు. ఈమొత్తముధర ౧౨౦ వాయిదాలలో చెల్లించవలసియుండును. ప్రస్తుతము చెల్లించు కిరాయయే పర్యాయముగా పరిగణింపబడును. ఈగృహములు ఇదివరకు కిరాయదార్లుగా ఉన్నవారలకే అమ్మబడును.

యువతీ ఫలాయనము

బాలిక పహరణము

కాచీగూడెములోని ఉపాధ్యాయునుల ట్రేయినింగుపాఠశాల విద్యార్థినియగు నొక యువతి పలాయనమైనటుల తెలియుచున్నది. పాఠశాల సెలవురోజువాడు ఆయువతి ఎవరో ఒకఉపాధ్యాయిని శిష్యులకు విందేర్పాటుగావించినదని ఇంటిలోచెప్పి బాడుగ ఘటార్కాలో పాఠశాలకుపోయినది. అక్కడ కొద్దికాలము వున్నతర్వాత ఎవరోయువకుడు టాంగాలో రాగానే అతనిటాంగాలోవెళ్లినట్లు తెలియుచున్నది. ఆ స్త్రీ ఇంటినుండి బయలుదేరినపుడు నగలుకూడాధరించుకొని వెళ్లియుండెనట.

సుంకపు శాఖోద్యోగులసభ

సుంకపుశాఖ ఉన్నతోద్యోగులసభ కొద్దిరోజులలోనే జరుగగలదని వదంతి.

ఉస్మానియా వైద్య కళాశాల సహకార సంఘము

మొన్నటి గతశుక్రవారము సాయంత్రం గంట లకు ఉస్మానియా వైద్య కళాశాల సహకారసంఘ వార్షికసభ క్యాబినెటు, మంత్రివర్గ సభ్యుల ఏర్పాట్లకొరకై జరుపబడెను. ఈదిగువ ప్రకారము ఎన్నుకొనబడిరి.

కళాశాల ప్రధానోపాధ్యాయులగు డాక్టరు హైదరలీఖాన్ గారు అధ్యక్షుడు; ... సంవత్సరపు విద్యార్థియగు మహమ్మదుయూసుఫ్ జేబీ ఉపాధ్యక్షుడు, ఐదవసంవత్సరపు విద్యార్థియగు మహమ్మదు ... కార్యదర్శి మూడవ సంవత్సరపు విద్యార్థియగు మహమ్మదుయూసఫు సిద్ధిఖీ సహాయ కార్యదర్శి, నాల్గవసంవత్సరపు విద్యార్థియగు మహమ్మదు షరీఫుద్దీన్ గ్రంథపాలకుడు, మరియు అబుల్ కలాం సిద్దీఖీ కోశాధిపతి.

ఆంధ్ర యువతీమండలి

శ్రీయుత విశ్వనాథ సత్యనారాయణగారి కవిత్వ కాలక్షేపము

హైదరాబాదు (దక్కన్): ౧౦-౮-౧౯౩౭

మైమండలి కార్యదర్శియగు శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారిగారు ఇట్లు వ్రాయుచున్నారు:—

మైమజమలి యాజమాన్యమున బుధవారం ౧౧-౮-౩౭ నాడుమధ్యాహ్నము ౨ గంటల నుండి మలకపేటయందు సుప్రసిద్ధఆంధ్రకవిశేఖరులైన శ్రీయుతవిశ్వనాథసత్యనారాయణగారు స్వరచితమైన గేయములను వినిపించిరి. మండలి అదృష్టవశమున కవిగారికి ఆరోజున మరేటి కార్యక్రమములేనందువలన నిదానముగ కథాసంగ్రహమును, భావములను విపులముగ వివరించుచు కోకిలమ్మపెండ్లి, కిన్నెరసానిపాటలు, కృష్ణగీతలు సంపూర్ణముగాను, గంభీరముగాను ౫ గంటలవరకు తమ శ్రావ్యమైన కంఠముతో వినిపించిరి. ఇంతేకాక కోకిలమ్మపెండ్లి యనిన మామూలుకోకిలకు వివాహముకాదనియు, చాలమంది అభిప్రాయపడునట్లు సంస్కృతభాష నుండి తెలుగుభాష పుట్టియుండలేదనియు, తెలుగుకూడ ప్రత్యేక స్వతంత్ర భాషయేయనియు నిరూపించు అన్యాపదేశకావ్యమని నుడువుచు, చిలకతల్లి, సంస్కృతభాషగాను, కోకిలమ్మను తెలుగుభాషగాను వర్ణించిన భాగములందలి వివరములన్నిటిని విడదీసిచెప్పినారు. ముఖ్యముగ కృష్ణగీతలు సభ్యురాండ్రకు యెక్కువ ఆహ్లాదమును కలిగించినవి. ౫ గంటలతరువాత సభచాలింపబడెను.

కృతజ్ఞత

మామండలికి "యుగవాణి" వారపత్రికను దానముచేయుచు సోదరీలోకముపై తమకుగల ఆదరాభిమానములను వెల్లడిచేసిన శ్రీయుత అవసరాల అనంత కామేశ్వరరావుగారికిని, మండలిపక్షమున స్థాపించిన పుస్తక నిలయమునకు అమూల్యమైన ౩౦ గ్రంథములను దానముచేసిన శ్రీమతి కస్తూరి వరలక్ష్మీదేవిగారికిని మా మండలిపక్షమున కృతజ్ఞత తెలుపుకొనుచున్నాము.

బాలికల ఉన్నతపాఠశాలలో

హైద్రా: ౧౪-౮-౩౭:—

నేడుమధ్యాహ్నము గం. ౧-౩౦ ని. లకు సుప్రసిద్ధ కవిపుంగవులగు శ్రీవిశ్వనాథ సత్యనారాయణ ఎం.ఏ.గారు ఉపాధ్యాయ సంఘమువారి యాహ్వానముపై పాఠశాలకరుదెంచిరి

పాఠశాలావరణమున విద్యార్థినీ, ఉపాధ్యాయ పాధ్యాయినులసమావేశమయ్యెను. శ్రీయుత ప్రధానోపాధ్యాయులవారు శ్రీకవిగారిని పుష్పమాలాంకృతులంజేసిరి. శ్రీయుత వ్యాకరణ శిరోమణి సి. హెచ్. రంగాచార్యులు కవిగారిని విద్యార్థుల కెరుకపరచి ప్రసంగించ ప్రార్థించిరి

వీగారు శారదాస్తోత్రముగావించి హృదయ ... విద్యార్థినులకీ క్రింది మహోపదేశమొసంగిరి


"భారతీయ "జాతీయత" పురుషులలో నానాటికి క్షీణించుచున్నది. పరామకరణమెక్కువగుచున్నది. ఇటి యవగుణములమాన్పిం

ని దేశ జాతీయసౌభాగ్యముల నిలుపవలసియున్నవారు మీరలే నేడేమైన మనపూర్వ నాగరికత నిలచియున్న యద్దానికి మానినీమతల్లులగు మీరలేకారణము కానిచో హిందూనాగరికత యెన్నడో నశించి నామరూపములేక పోయియుండును మరియుయితరదేశవివాహోద్దేశము వేరు మనదేశ వివాహోద్దేశమువేరు ఇది యంతయు భగవదుపాసనకు చక్కనిమెట్టు ఆట్టిదాని నలవరచుకొనుటయే వివాహ పరమోద్దేశము. ఆట్టిదానిని చక్కగ దెలిసికొని ఉత్తమగృహిణులు, వీరమాతలు గండు."

ఇట్లుపన్యసించి సచ్చిదానందశబ్దమును సందర్భవశమున చాల సులభశైలిలో వివరించిరి.

మరిరెండుచోట్ల నుపన్యసింపవలసియుండుటచే వారింతటితో ముగింపనున్నతరిశ్రీయుత గణపతిరామయ్యగారు వారి ఆంధ్రప్రశస్తిలోనివియు కిన్నెరసాని పాటలలో కొన్నియు చదువ బాలికలుగోరుచున్నారనిచెప్ప కవిగారు పైవానిలో కొన్నింటిని పాడి అందర సంతసింపజేసిరి

శ్రీయుతప్రధానోపాధ్యాయులవారు ఉపాధ్యాయసంఘపక్షమున కవిగారికి కృతజ్ఞతాభివందనములర్పించిరి కవిగారుతామురచించినగ్రంథములను పాఠశాల పుస్తక భాండాగారమునకు నీయ వాగ్దానమొసంగిరి. బాలికల మంగళగీతికలతో సభముగిసినది.



అఖిలాంధ్ర కథకుల సమ్మేళనం

కథలసంపుటాల ప్రదర్శనం

హైదరాబాదులో ఆగష్టు 28,29 తేదులలో జరుగును అది

శ్రీ వి. యజ్ఞగిరిగారు బి.ఏ.ఎల్ ఎల్ బి. అధ్యక్షత వహిస్తారు.

హైదరాబాదు [దక్కను] సుల్తానుబజారు లోని శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయసత్తు వ నిలయమందిరంలో 1936 ఆగష్టు 28 29 శుక్రశనివారములలో అఖిలాంధ్రకథకులసమ్మేళనం జరుప నిశ్చయింపబడినది.

ఈసమ్మేళనంలో ఇదివరకు ప్రకటింపబడని చిన్నకథలు, కథలనుగురించియు, కథకులనుగురించియు ఉపన్యాసలు చదువబడును

సమ్మేళనంతోబాటు నిలయమందిరంలో ఇదివరకు ప్రకటింపబడినచిన్నకథల సంపుటాలుప్రదర్శింపబడుతాయి

పేరుపొందిన కథకులు శ్రీ వి యజ్ఞగిరిగారు బి.ఏ ఎల్ ఎల్.బి. అధ్యక్షతవహించుటను అంగీకరించారు.

సమ్మేళనంలో అఖిలాంధ్ర కథకులు, విమర్శకులు పాల్గొని సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోర్కె.

గమనిక.—సమ్మేళనంలో చదువబడు చిన్నకథలు, విమర్శనలు నిలయమువారేర్పాటుచేసిన ఉపసంఘంవారు పరిశీలించి కావ్యక్రమాన్ని నిర్ణయిస్తారు, కాబట్టి కథకులు, విమర్శకులు తమరచనలన్ని నిలయానికి ఆగస్టు 25 వ తేదీవరకు చేరేట్లు పంపప్రార్థితులు ప్రదర్శనంలో పెట్టదలచిన ముద్రితకథల సంపుటాలని గ్రంథకర్తలుగాని, ప్రకాశకులు ఆ 25 వ తేదీ వరకే పంపగోరుచు

రాగా రాలేనికథకులు, విమర్శకులు తమ్మి పంపితే సమ్మేళనంలో చదివెదము.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం సుల్తానుబజారు హైదరాబాదుదక్కను	కస్తూరి కృష్ణస్వామి గౌరవ కార్యదర్శి

దిక్కులేని శవము

హైదరాబాదు (దక్కను) గత శనివారముతోడ్జా కామాటిపుర (హైదరాబాదు) స్టేషనునకు సమీపములో నున్న కరబయులు ప్రదేశమున ఒకశవము పడియుండెను ఇది ఫకీరొకనిదనియు అతడెవరో తెలియరాలేదనియు అకస్మాత్తుగా మరణించియుండునని యు అనుమానించుచున్నారు.

మోతీమహాల్ సినిమా ఉద్యోగుల చాలాను

మోతీమహాలు పరిసరపు అభియోగమునుగూర్చి సేకరములో సమాచారము నిర్ణయమునకు నేర మొక్రింద అరెస్టుచేయబడి జమానతుపై విడుదలచేసిన సినిమావారలను నగరరక్షకశాఖవారు న్యాయస్థానములో చాలాను చేయబోవుచున్నారు

సినిమాకంపెని వారలకై ప్రసిద్ధ న్యాయవాదులును ఫౌజ్దారి అభియోగములలో ఖ్యాతిగాంచినవారునగు ఫజల్ హఖ్ గారిని ఏర్పాటుచేసినటుల తెలియుచున్నది వీరికితోడుగ కొందరు హైదరాబాదు స్థానిక న్యాయవాదులుకూడా చేరియుండగలరు ఇదివరలో ఫజల్ హఖ్ గారు కలకత్తాపుర పాలకసంఘాధ్యక్షులుగా యుండిరి

పూజారులూ జ్యోతిష్కులు బిచ్చగాండ్రు కారు

హైదరాబాదు బజారులలోనొకటగు కోఠీ అను బజారువాస్తవ్యులగు జ్యోతిష్కులు నగరరక్షకశాఖాధికారులకు సవాబురహమతు యారుజంగు బహద్దురుగారికొక మహజరు సమర్పించినారు, "జ్యోతిష్కులు తమ తాత తండ్రుల కాలమునుండి జ్యోతిషమును చెప్పుట, పూజలు చేయుట ప్రత్యేకావసరములకొట్టి మతసంబంధమైన కర్మలను కూడా నెరవేర్చుట—వృత్తిగా పెట్టుకొనియున్నారు. ఇట్టివారిని బిచ్చగాండ్రగ పరిగణించక, ఎత్తుకశాఖపద్ధతి ప్రకారము ఈ దఫా ననుసరించి వారిపై అటంకము లు కలిగించుటయు, న్యాయస్థానమున కొప్పగింపబడుటయు మాకు చెందకుండచేయ ప్రార్థితులు" అని ఒకవిజ్ఞప్తి సమర్పించుకొనిరి

"ప్రభుత్వ ప్రజలు వివాహవిషయమునకు కోర్టుకోడు ఎవరైతే ప్రజలను పీడించుచు వారలవస్తువులకు నష్టముకలుగునట్లు భిక్షాటన చేయుచుందురో వారికే ఆదఫా సంబంధించియుండును" అని నవాబు రహమతుయార్జంగు బహద్దురుగారు ప్రత్యుత్తరముగా వ్రాసిరి

న్యాయవాదికి శాశ్వత సనదు

సుల్తాను బజారు (హైదరాబాదు) నివాసులగు శ్రీ యుత హరిశ్చంద్ర హెగ్డే బి. ఏ. ఎల్ ఎల్. బి (ఉస్మానియా) వకీలుగారికి అవ్వల్ దర్జా వకీలుపని చేయుటకు గతయేడు మొదటి దర్జా న్యాయవాదులగట్లు దఫా ౧౩ సెం.౭౩ రు ననుసరించి హైకోర్టువారు శాశ్వత సనదు ఇచ్చినారు. ఈ హెగ్డే గారు మొత్తము న్యాయస్థానములలో మరియు అన్నిశాఖలలో పైరవి చేయుటకు అర్హత ఏర్పడినది

ప్రజాపక్ష విద్యా మహాసభ

ప్రభుత్వ ప్రకటన

ప్రభుత్వప్రకటన శాఖాధికారిగారిట్లు తెల్పుచున్నారు —

విద్యా మహాసభ జరుపుకొనుటకై ప్రభుత్వము వారు అనుజ్ఞనీయలేదని కొన్ని పత్రికలలో ప్రచురించినవిషయమున అధారమేలేదు ప్రభుత్వమువారు సాధారణముగాకోరు జమానతును ఈమహాసభవిషయములో నిర్బంధముగ కోరియుండక, యోగ్యులగు పెద్దమనుష్యుని అప్పగింతగా పెట్టుకొనిన చాలునని మాత్రమే కోరియుండిరను సంగతిని జ్ఞాపకము చేసికొనవలెను ఇట్లు నిర్ణయించుకొనబడిన పెద్దమనుష్యుని పేరు ప్రభుత్వమునకు అంగీకారమువారేదు అంతేకాని సభ జరుపుకొనుటకే అనుజ్ఞ ఇవ్వలేదనుట సరికాదు.

నిరాధారుల సంరక్షణ

వైద్యశాఖలో క్రొత్త ఉపశాఖ

నిరాధారులగు బాలుర సంరక్షణార్థమైనొక శాఖను ఏర్పాటుచేయుటకు ప్రభుత్వమువారు పూనుకున్నారనియు, ఈశాఖ వైద్యశాఖకు సంబంధించినదై యుండుననియు, ఈ నూతన శాఖ వైద్యశాఖకులోబడి పనిచేయగలదనియు తెలియుచున్నది

న్యాయవాదుల మహాసభ

ఈసంవత్సరము అక్టోబరు నెల చివరవారము లో న్యాయవాదుల మహాసభ వరంగల్లులో జరుగగలదనియు, సరియైన తేదులు జిల్లాల న్యాయవాదుల (వకీళ్ల) కార్యములకు మీర్లుమలను [illegible] తర్వాత ప్రకటింతుమనియు వరంగల్లు న్యాయవాదుల సంఘ కార్యదర్శిగారు తెలుపుచున్నారు

గోడ కూలుటచే మనుష్యుని మరణము

మహబూబుగంజు (హైదరాబాదు)లో చాలారోజులనుండి మడిగెలుకట్టుటం జరుగుచున్నది. [illegible] పనులు చేయుచున్నారు [illegible] గడచిన తేది ఉదయం ఎప్పటి వలెనే కూలీలు పనిచేయుచుండిరి. ఒక కూలివాడు గడ్డపారతో గోడను తొలగించి, ప్రక్కకు [illegible] ప్రయత్నపడుచున్నంతనే గోడ కొంతభాగము అకూలివానిపైపడి రాళ్లు, మట్టి [illegible] వెంటనే సాహ్యము కొరకుతక్కిన కూలివాండ్రు వచ్చి రాళ్లను, మట్టిని తీసి పైచి మనుష్యుని బయటికిలాగినప్పటికి చచ్చియుండెను అందలకొందరుజనులు గుమికూడిరి పోలీసువారికి తెలియపరచగానే వచ్చి పంచనామాచేసుకొని శవము వారసులకు ఒప్పగించిరి

మున్నూరు కాపు నవయువక మండలి

విద్యాశాఖ ప్రారంభోత్సవము

గడచిన ఆగస్టు [illegible] శనివారము నాటి సాయంకాలము కాచిగూడెమునందలి శ్రీయుత బొజ్జం నరసింహులుగారి నూతనభవనమునందు శ్రీయుత తుంగా సాంబయ్య గారి అధ్యక్షతక్రింద హైదరాబాదు మున్నూరుకాపు నవయువకమండలి విద్యాశాఖయొక్క ప్రారంభోత్సవము జరిగినది


సభను అధ్యక్షులగు సాంబయ్యగారు సభను ప్రారంభించుచు విద్యాశాఖ యొక్క ఔద్యత్యమునుగురించియు కర్తవ్యమును గురించియు తెలియచేసిరి [illegible] మన స్త్రీలకు తెలిసికొనుటకై పత్రికాపఠన మందిరములనేర్పరచవలయుననియు, గ్రంథ పఠనమునకై ఇదివరకే మందిస్థితిలోనున్న గ్రంథాలయములలో సభ్యులుగ చేరవలయుననియు, మనసంఘము నెదుర్కొనుచున్న సమస్యలను విడదీసి పరిశీలనచేయుటకే యువకులు పత్రికల పఠనమున ప్రయత్నించవలయుననియు, దేశనాయకులు, ముఖ్యముగా తమ వక్తృత్వప్రభావమువల్లనే జనసామాన్యమునకు నాయకత్వము వహించి దేశములను ఉద్ధరించుచున్నారు గనుక మనకిలసాధనములను సంపాదించుకొనవలసియున్నదనియు వీరు ఉపన్యసించిరి తరువాత శ్రీ పగడాల పాండురంగం అను బాలుడు మాతృభాషకాపుల ఔన్నత్యమును గురించి చక్కని యుపన్యాసమును గావించెను మండలి కార్యదర్శియగు శ్రీ ఏ ఆర్ బాబయ్యగారు విద్యాశాఖయొక్క ముఖ్యోద్దేశములనుగురించి కొంతవిపులముగా ఉపన్యాసంలో వివరించిరి. వీరు ఉపన్యాసపూరితులగు వక్తలు ప్రపంచ చరిత్రములో నెట్టిఅద్భుతములు కలుగజేసిరో ఉదహరించుచు వక్తృత్వప్రభావమును చక్కగ కొనియాడిరి. మాతృభాషయొక్క ప్రాధాన్యమును వివరించుచు ఈశాఖ మాతృభాషాభివృద్ధికై పాటుపడుననియు తెలిపిరి పిదప [illegible] ముఖ్యాంశములను శ్రీ బి.ఎస్. సెట్టిగారు తెలుగులో తెలియచెప్పిరి. శ్రీ పొన్నబాల రాజయ్యగారు ప్రోత్సాహ వాక్యములతో కార్యసాధనను గురించి ఉపన్యసించిరి శ్రీయుత పల్లకొండ నరసింహారావు పంతులుగారు ఆప్తసలహాలను సభకు రాజాలనందుకు చింతిల్లుచు, విద్యాశాఖను ఆశీర్వదించుచు పంపిన సందేశమును మండలికార్యదర్శులగు శ్రీ ఎల్లంపత్యనారాయణగారు చదివి వినిపించిరి

సభ ముగిసినపిదప శ్రీయుత బొజ్జం ఆదినయ్యగారు సభ్యులందరికి అల్పాహారపు విందొసంగి సత్కరించిరి

గోలకొండ పత్రిక

ధాత నామ సం॥ శ్రావణ బ॥ ౧౫

సోమవారము



ప్రజలే ప్రభువులు

పాశ్చాత్య దేశములలో పూర్వము ప్రభువుల నిరంకుశపీడన వేగమునకు ప్రజలు తాళజాలక విసుగుజెందియున్న కాలములో ఫ్రాన్సు దేశమందుపుట్టి, అట్టి నిరంకుశాధికారమునకు ప్రతికూలముగా పీవదొడగిన "స్వాతంత్ర్య, సర్వసమత్వ, సోదరభావ" సిద్ధాంత (Liberty Equality and Fraternity) జయఘోషమారుతముచే అనేకమకుటములు ఎగరగొట్టివేయబడెను. కాని నిరంకుశాధికారతత్వముయొక్క ఉదుకు పూర్తిగా ప్రశాంతించియుండక, తిరిగి ఇటీవల భిన్నరూపములతో తలయెత్తి విజృంభించినది. ఇటలీలో ఫాసిస్టుతత్వమున్ను, జర్మనీలో నాజీతత్వమున్ను ఈ నిరంకుశాధికారతత్వముయొక్క రూపాంతరములే. ఈవిధముగ నిరంకుశాధికారతత్వవేగము తగ్గినంతవరకు "స్వాతంత్ర్య, సర్వసమత్వ, సోదరభావ" తత్వముకూడ తృప్తిచెందజాలదు. ఇట్లు ఈరెండు తత్వముల వేగములును శాంతించక సంఘర్షించుచుండుటయొక్క ఫలితమే ఇపుడు స్పెయినులో ఫాసిస్టులకును, సామ్యవాదులకును జరుగుచున్న పోరాటము. మన భారతదేశములోను ఈరెండుతత్వముల సంఘర్షణ లేకపోలేదు.

అనేక సంస్థానములలో నిరంకుశాధికారమేఇపుడు పరిపాలనావిధాన ముఖ్యసూత్రము. ఈసంస్థానములలో ప్రభువుయొక్కగాని, ప్రభువుగారి కొలువులోనుండు ప్రభుత్వోద్యోగులయొక్కగాని మాటయే శాసనముగ చెల్లుచున్నది. ఆమాటకు (అది వాస్తవముగా ఎంతశాసనవిరుద్ధమైనను, ఎంత అక్రమమైనను) అంగీకరించనివానికి ఏదోయొకశిక్ష జరుగకతప్పదు. అయితే భారతదేశము బ్రిటిషు సామ్రాజ్యము క్రిందికి వచ్చినప్పటినుండియు ఫ్రాంసుదేశమునపుట్టిన "స్వాతంత్ర్య, సర్వసమత్వ, సోదరభావ" మారుతములు బ్రిటిషు రాజనీతితోపాటు ఈదేశముపై వీవసాగినవి. మెల్లగా తుదకు సంస్థానములలోనను జొచ్చినవి. ఈభావముల ప్రేరణచేతనే ఇపుడు సంస్థానములలో ప్రజలు తాము ఎన్నుకొన్న ప్రతినిధులతోనిండిన శాసనసభలుగావలెననియు, రాజ్య పరిపాలనాధికారులు అట్టి శాసనసభలకు విధేయులై పరిపాలన సాగించవలెననియు, అట్టి పరిపాలనాపద్ధతిని సాధ్యమైనంత్వరలో స్థాపించవలెననియు సంస్థానాధిపతులను కోరుచున్నారు. ఇట్టి శాసనసభల నేర్పరచుట తమ నిరంకుశాధికారపు వెలామణికి అటంకమును పెట్టుకొనుటయగునని అనేక సంస్థానాధిపతులు ఈప్రజలకోరికను వైరముతో చూచుచున్నారు. ప్రజలిట్టికోరికలను కోరకుండ ప్రజలనుబెదరించువిధానము లవలంబించుచున్నారు. పరిపాలనాధికారము మాకుగలదుకాబట్టి, కష్టమో నిష్ఠురమో, న్యాయమో అన్యాయమో మీరు మా యిష్టముప్రకారము నడువవలెననునది నిరంకుశాధికారసిద్ధాంతము. ఈసిద్ధాంతముప్రకారము పరిపాలితుడు పరిపాలకునిచేతిలో యజమానియొక్క ఆస్తివలె నుండవలెను. పరిపాలకునియిష్టము ప్రజలక్షేమమైయుండి, ప్రజలలో ఎక్కువమందికి సంతృప్తికరముగ నున్నంతకాలము ఈపద్ధతివల్ల చిక్కులేదుగాని, నిరంకుశాధికారము ననుభవించుచున్న పరిపాలకులు ఆఅధికారమును ప్రజలకు క్షేమదాయకముకాదాయను ఆలోచనతోనే నిమిత్తమే లేకుండ ప్రయోగించి ప్రజలనుపీడించుచో, ప్రజలు చిరకాలము సహించియుండరు. ఇది ప్రకృతిలక్షణము. దీనినిగుర్తించి వివేకవంతులగు కొందరు సంస్థానాధిపతులు తమ నిరంకుశాధికారమునకు తామే ప్రజాప్రతినిధి సంస్థలను హద్దులను క్రమక్రమముగ వృద్ధిచేయుచున్నారు. మన నిజాంసంస్థానప్రభుత్వము కూడ ఈవిషయమున ఔదార్యముతోనే ప్రవర్తించుచున్నదనుటకు ఇదివరకే అనేక నిదర్శనములు కనబడినవి, ఇంకను కనబడుచున్నవి.

మొన్న హైదరాబాదు సివిలుసర్వీసు విధాన స్థాపన దినస్మరణోత్సవ సందర్భమున, మహువ నిజాంప్రభుత్వ రాజకీయ విద్యాశాఖల మంత్రియగు నవాబు మెహిదీయార్ జంగు బహాదరుగారు ఉద్యోగముచేయు సివిలుసర్వీసు అధికారులకు ఈక్రింది ఆదర్శమును ఉపదేశించిరి. ఇది అట్టి అనేక నిదర్శనములలోనొకటి.

> "మీరు ఏప్రజలకు సేవచేయుచున్నారో రాజ్యపరిపాలన జరుగుటకు వలయు ద్రవ్యమునంతయు ఎవరుఇచ్చుచున్నారో ఆహైదరాబాదు సంస్థాన ప్రజలు మీకు ప్రభువులు. అనుమాట మరవకుడు. ఈప్రజలకు భక్తివిశ్వాసములతో సేవచేయుటద్వారా మాత్రమే మీరు ఈరాజ్యమునకు శ్రేష్ఠతమమైన సేవచేయగలరు."

ఇదివరకు మహువ నిజాంప్రభువుగారును, ప్రధాన మంత్రియగు మహారాజా సర్ కిషన్‌ప్రసాదు బహాదరుగారును, ఇతరమంత్రులును అప్పుడప్పుడు ప్రభుత్వము ఉండునది ప్రజలక్షేమాభివృద్ధులకొరకే, ప్రజాక్షేమమే తమకుప్రియము ఇత్యాదివచనములను చెప్పయుండిరిగాని, ప్రజలే ప్రభువులను వచనమును బాధ్యతగల ప్రభుత్వాధికారిగాని బహిరంగసభలో ఉచ్చరించగా వినియున్నట్లు మాదృష్టిలోలేదు. కనుక ఇపుడు రాజకీయమంత్రిగారి ఈఉపదేశము మన సంస్థానపరిపాలనలో క్రొత్తయుగమునకు అవతారికయని చెప్పదగినంత వచనము. మెహిదీయార్ జంగుగారికి పూర్వము ఉపన్యసించిన మహమ్మద్ అహమ్మదుల్లాగారు [హెచ్ సి యస్]ను ఇదేశ్రుతిలో నిట్లు ప్రబోధించిరి. "మనము మనముత్తాతలనాటి భావములగుహోదా, అధికారము లను వాటికై పెనగులాడక, సానుభూతి, పలుకుబడి, ప్రేమ అనువాటితో కార్యములను సాధించుటకు నేర్చుకొనవలెను." ఏరాజ్యములోగాని ప్రజలకు పరిపాలనాధికారులనుండి ఇంతకంటె ఇంకేమికావలెను? ఏదైతే ప్రజల అపేక్షయో దానిని మన పరిపాలనాధికారులు అంగీకరించుచున్నారు. నిరంకుశాధికారతత్వము ఈభూమిపై ఉద్రేకము తగ్గక పోరాడుచున్నపుడు, "మన ప్రభుత్వాధికారులును తలచుకొన్నచో "మేమే సర్వాధికారులము, మామాటకు అడ్డులేదు, మేము ప్రభువులము, ప్రజలుదాసులు'అని చెప్పవచ్చును. కాని ఆపద్ధతిని విసర్జించుటలో రాజకీయ మంత్రివర్యులయొక్క (వారి ప్రభుత్వము వారియొక్క అనికూడ నమ్మెదము) వివేకమును ఔదార్యమును ఎంతయు ప్రశంసనీయములు. ఈఉదార వివేకపద్ధతి ఆచరణలన్నిటిలోను ప్రవేశించి మన రాష్ట్రమందు నిజమైనశాంతిని పోషించుగాకయని ఆశించుచున్నాము!

రైల్వే ఖుఫ్యా మొరటుతనము

(స్వ వి)

హైదరాబాదు ౧౦-౧౧-౪౫ ఫ

సుమారు ౧౫ దినములనుండి హైదరాబాదు సికింద్రాబాదు నగరములలో ఉపన్యాసములనొసర్చుచు తమ కవితాగానామృతముచే ఆంధ్రులను ఆనందపరవశులనుగావించిన సుప్రసిద్ధాంధ్రకవులగు శ్రీయుత విశ్వనాథ సత్యనారాయణగారు నేడు (౧౬-౮-౩౬) ఉదయము ౮ గంటల రైలులో బందరుకు బయలుదేరిరి. వారిని వీడ్కొలుపుటకుగాను నాంపల్లిస్టేషనువద్దకు శ్రీయుతులు ప్రతాపరెడ్డి, నరసింగరావు, మందుముల రామచంద్రరావు, ఇల్లిందల సీతారామరావు, ఇల్లిందల రామచంద్రరావు, ఎన్ కోదండరామరావు, బూర్గుల వెంకటేశ్వరరావుగారలు వెళ్లి కవిగారిని పుష్పమాలలంకృతులగావించిరి.

స్టేషనువందుఈసందర్భమునఒకయత్యాచారము జరిగెను. ఒక రైల్వే డిటెక్టివు పోలీసుఉద్యోగి [పేరు శ్రీపసింగుఅని తెలిసినది] కవిగారు కూర్చొనినడబ్బాలోఎక్కి వారిఎదురుగ కూర్చొని మర్యాదకు భంగకరముగుపద్ధతిని కూర్చొనెను. దగ్గరనున్నవారు వారించినను ఎగలేదు. మీదుమిక్కిలి నిందావాక్యములను నీచోక్తులను ప్రయోగించెను. తాను ఒక గొప్ప పోలీసు ఉద్యోగికొన తనయిష్టమువచ్చినట్లు ప్రవర్తించుటకును, అరస్టుచేయుటకును, సోదా చూచుటకును తనకు అధికారముకలదనివచించి, మిగుల నీచముగ ప్రవర్తించెను. రైల్వే పోలీసు అధికారులు ఇట్టిఉద్యోగులను మందలించవలసియున్నది. లేకపోయిన ప్రజల గౌరవమర్యాదలకు భంగముకలిగి చిక్కులు కలుగవచ్చును.

తిరుపతి వేంకటకవుల స్మరణ

[స్వ వి]

గతశుక్రవారమునాడు సాయంకాలము ౫ గంటలనుండి సుల్తానుబజారులో డాక్టరు రామమూర్తిగారిఇంటిలో శ్రీయుత విశ్వనాథ సత్యనారాయణగారికి నూతనవస్త్రములతో సత్కారముచేయబడెను. మొదట సత్యనారాయణగారు తిరుపతివేంకటకవుల కవిత్వ పాండిత్యవిశేషములను గురించి సుమారు ఏబదిఅరువది మందికిపైగా కూర్చొనియున్న పెద్దలు రసజ్ఞులునగు సభాసదులకు ఆహ్లాదకరముగ నుపన్యసించిరి. అఖరున శిలాంకశాలలో సంస్కృతాచార్యులగు కురుగంటి సీతారామయ్యగారు అధునికులలో విశ్వనాథ సత్యనారాయణగారి కవిత్వము మెచ్చుకొనదగినదనిరి. పద్యములు చదువుటయందు వారి రీతి చాల ఆహ్లాదకరమనిరి. వచ్చిన సభాసదులకు అల్పాహారవిందుతో సభముగిసెను.

ఆంధ్రయువకులచే సన్మానము

[స్వ వి]

గత శుక్రవారము సాయంకాలము ౬॥ గంటలవేళ రెడ్డివిద్యార్థి వసతిగృహములో ఆంధ్రయువకులపక్షమున శ్రీయుత విశ్వనాథ సత్యనారాయణగారికి సన్మానముచేయుటకై సభకూడెను. శ్రీయుత ప్రతాపరెడ్డిగారు అధ్యక్షత వహించిరి.

ప్రతాపరెడ్డిగారు సన్మానమునకు ఉపోద్ఘాతముచెప్పుచు అధునికకవులలో విశ్వనాథసత్యనారాయణగారి కవిత్వము ప్రశంసింపదగినదని నిరూపించిరి. ఇట్టికవి ఏ యితరదేశములోనో పుట్టియున్నచో ఆదేశీయులు అతనిని ఎంతిగొప్పగనో సన్మానించి యుందురనిరి. మన ఆంధ్రులు ఆది గ్రహించలేకున్నారు. అయినను ఇప్పుడిప్పుడుగ్రహించుచున్నారనిఅనిరి. పిమ్మట రెడ్డిగారుకవిసన్మానము మనదేశమునకు చాల ప్రాచీనమైన సంప్రదాయమనియు, ప్రతిదేశము మంచికవులచే నాగరకమనిపించుకొనెననియు కొంతమంది కవులు సన్మానా... చెప్పిరి. స్థానిక ఆంధ్రయువకులు శ్రీ... నాథ సత్యనారాయణగారికి రూ... సమర్పించుకొనగలిగిరి. కాని ఇందు... ప్రధానముకాదు. దీని ఉద్దేశ్యమే [ఆంధ్ర... సన్మానమునందే] ప్రధానము. ఇట్టిసన్మానమును చేసిన ఆంధ్రయువకులు మెచ్చుకొనదగినవారు అని చెప్పి రెడ్డిగారు తమయుపన్యాసమును ముగించిరి.

పిమ్మట ఆంధ్రయువకులపక్షమున శ్రీయుత కోదండరామారావు బి ఏ, ఎల్ ఎల్ బి గారు కవిగారికి నొసట కుంకుమపెట్టి రూ ౧౨౬ లు సమర్పించి పూలమాలికవేసిరి. అధ్యక్షులవారు నూతన ఉత్తరీయము కంఠమున వేసిరి. ఏ బి వరసారెడ్డిగారొక పూలమాలికవేసిరి.

పిమ్మట కవిగారు లేచి ఇక్కడి ఆంధ్రయువకులు తమనుసన్మానించుటకు తాము వారలకు చేసినఉపకారమేదియులేదనియు. కాబట్టి ఈసన్మానము ఆయువకుల ఆత్మీయప్రేమను, అట్టి ప్రేమకు పాత్రుడగుటకు తమపూర్వజన్మ సుకృతమును సూచించగలదేగాని ఈజన్మలోతమ గొప్పతనమును దేనినిసూచించదనిరి. ఈసన్మానము చేసినయువకులకు ఒకచిన్న పద్యమును సమర్పించుకొనుచు దానిఅర్థమును చెప్పిరి. యువకులు చేసినసన్మానమే తమకు ప్రకాశము తెచ్చినదిగాని తమకు నిజప్రకాశము లేదని ఆపద్యభావము అపద్యమిట్లున్నది —

పద్యము

మీ ఎనిమిది పసిండి రొండెదలు నాపయివన
హైమకౌంతుల బెదజల్లి మాయ కీన
హృదయము ధగద్ధగితమై మహోజ్జ్వలితగె
అఖిలభారతీ యాంధ్ర విద్యార్థులారా!

అట్టిపద్యమును సమర్పించుచు కవిగారు తాము ఆంధ్రవిద్యార్థులిచ్చిన రూ ౧౨౬ లలో రూపాయ ౧ కి ఒకపదమైనను సమర్పించుకొనలేకపోతిమని కొంతచింతిరి.

పిమ్మట అధ్యక్షులవారు మరల లేచి కవిగారు ఆంధ్ర కవితాభిమానము తగ్గియున్న ఈస్థా

వైద్యులరిజిష్టరు చట్టము

అఖిలభారత ఆనువంశిక ఆయుర్వేద వైద్యసంఘముయొక్క అభిప్రాయము

హైదరాబాదు (దక్కను). ౮ ఆగష్టు ౧౯౩౬

గుంటూరులో ప్రధాన కార్యాలయముగల ఈ సంఘము హైదరాబాదు శాఖ యొక్క ౧వ మాసిక సమావేశము హైదరాబాదునగరమందు రామకోటిలో ఇస్లామియా ఆసెంబ్లీహాలులో నిన్న సాయంకాలము జరిగెను డాక్టరు ఆర్డర్ (బి యం యస్) గారు అధ్యక్షత వహించిరి ౧౯౩౬ జూలై ౧౬ వ తేదివారు జరుపబడిన "ఏ," "బి," "సి" తరగతుల పరీక్షల ఫలితములు ప్రకటించబడెను. "ఏ"తరగతిపరీక్షకువచ్చిన రాముందిలో ఉగురును, "బి" మరియు "సి"తరగతుల పరీక్షలకువచ్చిన ౭గురిలో ఒకరు "బి"లోను, ౫గురు "సి"లోను ఉత్తీర్ణులైరి

పిమ్మట సంఘసభ్యులకు కొద్ది కాలములో ఈరాజ్యములో బ్రిటిషుఇండియాలోవలెనే ప్రవేశపెట్టబడబోవు "వైద్యులరిజిష్టరు చట్టము" ఎఱుకపరచబడెను ఈచట్టము క్రింద సమర్థులగు వైద్యుల పేర్లుమాత్రమే రిజిస్టరు చేయబడును గనుక అసమర్థులగువారలు వైద్యవృత్తి నవలంబించవీలుండదు కావుటచే ఈచట్టము మంచిదని సభ్యులకు చెప్పబడెను ఈ సంఘసభ్యులకు ఆ చట్టము నిర్ణయించిన ఉన్నత ప్రమాణదశకు తెచ్చుటకై ఇకమీద నెలకొకసారిగాక వారము నకొకసారి సభ్యులకు వివిధ విషయములను గురించి ఉపన్యాసముల నిప్పించుటద్వారా శిక్షణమొసంగబడునని ప్రకటించబడెను.

తర్వాత ఈసంఘమున ప్రతినిధిగ గుంటూరులో ౧౦౨౫ ౧౯౩౬ నాడు జరిగిన పైసంఘము మహాజన సమావేశమునకు పంపబడినఅంగము ఈ మొదలియారుగారి నివేదికలోని అంశములు సభ్యులకు తెలియపరచబడినవి. అమహాజనసభ [illegible] కలిసి వివిధ గ్రామములనుండి వచ్చిన సభ్యులువచ్చి అనేకవిషయములను ఆలోచించిరి. అందొకటి [illegible] నాడు ప్రారంభించబడిన రామమూర్తి ఆయుర్వేద [illegible]లనుపూర్వవది.దూర దేశములనుండివచ్చు విద్యార్థులకు భోజన విద్యాభ్యాసములన్నియు గలిగి, ఆయుర్వేదముతోపాటు ఇతర సంప్రదాయవైద్య విశేషములను గూడ బోధించు ఏర్పాటుగల వైద్యశాలల [illegible] ఆంధ్రదేశమునకంతయు అది ఒకటేనని మహాజనసభవారు తీర్మానముచేసిరట.

పిమ్మట చాలకాలమునుండి వైద్యవృత్తియందు అనుభవముగలవారలకు గౌరవబిరుదులనిచ్చు విషయమై ఆలోచించు కొన్ని షరతులతో బిరుదుప్రదానము నిర్ణయించబడెనట

వర్షము కురియుచుండుటచే చాలమంది సభ్యులు రాలేదు. ఉపన్యాసకులగు డాక్టర్ టి రామచంద్రరావు, యం డి (హోమియో), డి. డి. యస్. గారు తప్పు మరెవరుగాలేదు [illegible] లోని ఎముకలభాగములను గూర్చి ప్రసంగించిరి.

తక్కిన కార్యక్రమము పూర్తియైన తర్వాత సభ ముగించబడెను.

హైదరాబాదు మద్యపాన నిరోధ సంఘము

ప్రజాహిత సంస్థల సహకారము కోరబడుట

[స్వ వి]

హైదరాబాదు మద్యపాన నిరోధసంఘము అనునది మనరాష్ట్రములో ప్రభుత్వమువారిచే స్థాపించబడినసంఘము. ఈ సంఘమువారు ఇదివరకే ఈమద్యపాననిరోధ ప్రచారము చేయుచున్న ఇతర ప్రజాహితసంస్థల సహకారముకూడ కోరుటకు నిశ్చయించుకొనినారు ఈ నిర్ణయాను సారముగా ఈకోవ [అనగా ౧౭-౮-౧౯౩౬]నాడు జరుగబోవు సమావేశమునకువచ్చి తమకుతోచిన ఆలోచనలను చెప్పుటకు నిజాంరాష్ట్రాంధ్ర మహాసభా స్థాయిసంఘ కార్యదర్శులు కోరబడినట్లు తెలియుచున్నది. ఈరూల సంఘమువారు వివిధ సంఘములమధ్యను పనిని విభాగము చేయుటకై ఈ సమావేశములో ఆలోచింతురని తెలియుచున్నది

నూతన ధర్మవైద్యశాలలు

తెల్లపాడలరోగములను బాగుచేయువైద్యశాలలు సికింద్రాబాదులో ఒకటి హైద్రాబాదులో ఒకటి ఏర్పరచినటులను, సికింద్రాబాదు కంటోన్మెంటుహాస్పటలు అంగణములో ప్రతి మంగళ శుక్రవారములు ఉదయము ౭ గంటలనుండి ౧౦.౧౦ల వరకు, హైద్రాబాదు బజారులోనొకటగు సుల్తానుబజారు ప్రభుత్వవైద్యశాల అంగణములో పైవేళలలోనే చికిత్స చేయబడు ఏర్పాట్లు చేయబడినటులను ఘూల్ పేటలోకూడా నొకశాఖ ఏర్పడనున్నటులను మరియు ఈచికిత్సలు ఉచితముగానే జరుగునటులను ప్రభుత్వప్రకటన శాఖవారు తెల్పుచున్నారు

ఆంధ్రుని మహోన్నత విజయము

"దక్కన్ కమర్షియల్ ఫ్యాక్టరీ"యొక్క కార్యదర్శిగారు ఇట్లువ్రాసినారు —

ఈసంవత్సరము టైపురైటింగుచేయు వేగపుపోటీలో ఆంధ్రుడు అందరికంటెను అగ్రస్థానమున విజయవంతుడైనాడు వారిపేరు యం వి గోపాలరావు వారు మఘవ నిజాంగారి సంస్థానపు రైల్వేశాఖలో బోర్డుప్రయాణములశాఖయొక్క మూపరింటెండెంటుగారి ఆఫీసులో స్టెనోగ్రాఫరు పోయిన ౧౦ సంవత్సరములకుగాను మొదటితరగతిలో విజయముగాంచిన ఆంధ్రులు వీరొకరే వీరు నిమిషమునకు ౯౦ మాటలవేగముతో టైపుకొట్టిరి

రెండవబహుమతి ఢిల్లీలో డెవలప్మెంటుశాఖ [అభివృద్ధిశాఖ]లో పైపస్టుఅగు యన్ కె. సింహాగారికి పోయినది వారు నిమిషమునకు ౭౦ మాటలవంతున టైపుచేయగల్గిరి

మరి ౨౦ మంది పోటీచేసినవారలు నిమిషమునకు ౫౦ మొదలు ౭౫ మాటలవరకు నానావిధ వేగములకై సనదులొసంగబడిరి.

భార్యాభర్తల హక్కుల విమర్శనసంఘము

భార్యాభర్తలలో కలుగు మనస్పర్ధలను విమర్శించుటకు నిజామియా పాఠశాల పురాతన విద్యార్థులనొక సంఘమేర్పరచియుండిరి ఈసంఘమువారు నిదేశమహమ్మదీయులనుండి కొన్నిపద్ధతుల తెప్పించి ఒక చిత్తుతీర్మానము సిద్ధపరచియున్నారు. ఈచిత్తుతీర్మానము ౧- పతీరు౧౯౩౬వ తేదీన జరిగినసభలో ఆమోదించబడినది కొద్దిరోజులలో ఈచిత్తుతీర్మానమును ప్రభుత్వమువారికి పంపుకొనినతర్వాత తీర్మానములను ప్రజల కెఱుకపరచగలరని తెలియుచున్నది

సుంకపు శాఖాధ్యక్షుని దౌరాకార్యక్రమము

సుంకపుశాఖ అధ్యక్షులవారు ఈదిగువతేదులలో వరంగల్లుజిల్లా దౌరా చేయుచున్నటుల తెలియుచున్నది

౧౦ మెహరు ఆదివారము హైద్రాబాదునుండి వరంగల్లుచేరినారు ౧౧,౧౨,౧౩ మెహరు సోమ మంగళ మరియు బుధవారము వరంగల్లులోనేఉండగలరు ౧౪ మెహరు గురువారము వరంగల్లునుండి మధిరకువెళ్లి అక్కడ ౧౫, ౧౬ శుక్ర, శని ఆదివారములు మధిర మహాలు ఖానా పరిశీలించుదురు. ౧౮ మెహరు సోమవారము వరంగల్లునుండి ఖాజీపేటకు వెళ్లుదురు ౧౯ మెహరు మంగళవారము ఖాజీపేటనుండి రాజూరుకువెళ్లి అక్కడి మహాలుఖానాను పరిశీలింతురు. ౨౦, ౨౧, ౨౨ మెహరు బుధ, గురు, శుక్రవారములు రాజూరులోనేఉండి ౨౩ మెహరు శనివారము రాజూరునుండి ఖాజీపేటకు రాత్రి రాగంటలవరకు చేరుకుందురు ౨౪ మెహరు ఆదివారము ఖాజీపేటనుండి హైద్రాబాదుకు విజయము చేయగలరు

హైద్రాబాదు సైకిళ్ల మొత్తముసంఖ్య

౧౦ మెహరు ౧౩౪౫ఫ. కోజావరకు హైద్రాబాదులోని మొత్తముసంఖ్య [౨౬౧౧౦]లని పురపాలక సంఘమువారి లెక్కలనుండి తేలుచున్నది.

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటీ

లైఫ్ అష్యూరెన్సుకంపెనీ, లిమిటెడు,

స్థాపితము 1874 హెడ్డాఫీసు—బొంబాయి

1935 నివేదిక సారాంశము

క్రొత్తగా జారీఅయిన పట్టాలు	రూ	8 89 89 149
సంవత్సరాదాయము	,,	3 49 16 412
అమలులో నును పట్టాలు	,,	59 25 32 038
చెల్లించిన క్లెయిములు		17 43 21 855
అభివృద్ధిచేయబడిననిధులు		17 01 62 491

ఓరియంటల్ యొక్క జాగ్రతను, ప్రతిష్ఠను గురించి తెల్పుటకు ఈఅంకెలేచాలును.

ఈ ప్రవర్ధమానమగు పేరుపొందిన హిందూదేశపు భీమా ఆఫీసుతో మీ జీవితమును భీమాచేయుటకు ఆలసించకుడు.

వివరములకు వ్రాయుడు —

కావస్జీ జంషెట్ జీ అండ్ కో.

దక్కనుకు ఛీఫ్ ఏజంట్లు, ఓరియంటల్ లైఫ్ ఆఫీసు, తూర్పువీధి, పూనా ౧.

డి డి. జట్కార్, పైకము వసూలుచేయు ఏజంటు ౭౫, రెసిడెన్సిరోడ్డు, హైదరాబాదు.

యం. రాఘవేంద్రరావు, బి. ఏ., యల్ యల్. బి.,

౧౮౯, సుల్తాన్ బజారు, హైదరాబాదు (దక్కన్)

నైజాం రాష్ట్రమునకు యిన్స్పెక్టరు, ఆర్గనైజరు.

రాష్ట్రములో పైకము వసూలు చేయుటకు యితర ఏర్పాట్లు —

సికింధరాబాదు, నాందేడు—ఇంపీరియల్ బ్యాంకు అఫ్ యిండియా

వరంగల్లు, ఔరంగాబాదు, జాల్నా—సెంట్రలు బ్యాంకు అఫ్ యిండియా లిమిటెడ్

కావస్జీ జంషెట్ జీ అండ్ కో వారి ఖాతాకు జమకట్టవలెను.

[illegible] ఏజంటు, ఓరియంటల్ లైఫ్ ఆఫీసు [illegible] ఓరియంటల్ బిల్డింగు [illegible]

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అష్యూరెన్సుకంపెనీ లిమిటెడు

౧౯౩౫ సంవత్సరమునకుగాను పై భీమా కంపెనీయొక్క డైరెక్టరులు తయారుచేసిన నివేదికనుబట్టిచూడ, ఆ సంవత్సరములో ప్రపంచార్థికపరిస్థితి అంతగా బాగుపడకున్నను, జీవిత భీమా వ్యాపారములో పోటీ పూర్వముకంటె హెచ్చియున్నను, కంపెనీచేసిన వ్యాపారము చెప్పుకొనదగినదే అయియున్నట్లు బోధపడుచున్నది ఆసంవత్సరములో క్రొత్తగా చేయబడిన వ్యాపారము ౮౭౭౫౩ పట్టాలు; ఇవన్నియు మొత్తము రూ౭౭౭లక్షలకు భీమాచేయబడినవి అనగా పూర్వ సంవత్సరములోకంటె ౬౮౭౦ పట్టాలును, రూ౧౨౩లక్షల రూపాయల భీమాలును నివేదికసంవత్సరములోఎక్కువ అన్నమాట మరణముచే పండిన భీమా మొత్తములు రూ ౫౫౪ లక్షలు హక్కుదారులచే కోరబడెను ఇది పూర్వసంవత్సరపు అంకెలపై రూ౬౪లక్షలు ఎక్కువ. ఈ ఎక్కువలో రూ౨౪లక్షలు క్వెట్టా భూకంప ఫలితములు. ఆ భూకంపములో మరణించినవారిలో ఈ భీమా కంపెనీ పట్టాదారులు ౯౦ మంది గలరు

నివేదికవత్సరములో వసూలైన వడ్డీ నూటికి సం॥౧కి ౪ రూ౫ వంతున నున్నది దీనికి పూర్వసంవత్సరము నూటికి సం॥౧కి ౫.౦౮ వంతున నుండెను. వడ్డీరేట్లన్నియు పడుసమయములో మొత్తముమీద సరాసరిన నూటికి ౫వంతున వడ్డీరేటు నిజముగా తృప్తికరమని ఎంచదగినదే.

ఈప్రకారము వడ్డీవలని ప్రపంచమంతటను ఆదాయముతగ్గినను, కంపెనీవారు ఈ మూడేండ్లకుగాను పోయిన మూడు వాల్యుయేషన్లలో ఏరేటుప్రకారము ఇచ్చిరో అదేరేటు ప్రకారము బోనసు నీయదలచి యుండుట సంతోషకరము

మొత్తము కంపెనీ నిర్వహించిన ఉద్యోగుల ఈఅభివృద్ధి సాధించినందున ప్రశంసనీయులు.

[illegible] చే ఆంధ్ర కవితయందు [illegible] కలిగించుటచే కవిగా [illegible] ఆంధ్రవిద్యార్థుల [illegible] హృదయములను దగద్ధగిత [illegible]

ప్రజలే ప్రభువులు

సివిలియను ఉద్యోగులకు రాజకీయమంత్రిగారి ఉపదేశము

హైదరాబాదు సివిల్‌సర్వీసు స్థాపనదిన స్మరణోత్సవము

౧౧ అగస్టు ౧౯౪౬-వ తేదీ హైదరాబాదు సివిలుసర్వీసు యాజమాన్యమున హైదరాబాదు సివిలుసర్వీసు స్థాపనదిన స్మరణోత్సవము జరిగెను ఇదేసందర్భమున ఈసివిలుసర్వీసు పోటీపరీక్షలో అందరికంటెను ప్రథముడుగ నుత్తీర్ణుడైన విద్యార్థికి సర్ అక్బర్ హైదరీగారు ఏర్పరచినపతకము ఒసగుటకూడ జరిగెను గొప్పగొప్ప ఉద్యోగులును, పౌరులును, హైదరాబాదు సివిలుసర్వీసు పరీక్షలో కడతేరియున్న ఉద్యోగులును, ఇప్పుడుపరీక్షకు శిక్షణపొందుచున్న ఉద్యోగులును, సివిలుసర్వీసుతరగతులకు బోధనలుచేయు ఉపాధ్యాయులును ఈసందర్భమునజరిగినసభకు హాజరైరి.

అందరును తేనీరుపుచ్చుకొనినతర్వాత మహమ్మద్ అహమదుల్లా (హెచ్ సి సి యస్) గారు మ ఘన నిజాంప్రభుత్వమున రాజకీయ విజ్ఞానశాఖలమంత్రియగు నవాబు మెహదియారుజంగు బహద్దరుగారు సర్ అక్బర్ హైదరీగారేర్పరచిన పతకమును హెచ్ సి యస్ పోటీపరీక్షలలో ప్రథమముగ నుత్తీర్ణుడైన యావ్వాగారికీయవలసినదనికోరుచు, సంక్షిప్తముగ హైదరాబాదు సివిలుసర్వీసుకథను చెప్పిరి ఈ సివిలుసర్వీసు హైదరాబాదురాష్ట్రములో మొదటి నవాబ్ సాలారుజంగుగారి ఊహలోపుట్టినది ౧౮౭౦లో సివిలుఉద్యోగుల శిక్షణకై "మదర్సైఆలియా"లో ఒకతరగతి [క్లాసు] పెట్టబడెను అది ౧౮౯౧వరకుసాగెను ఈపద్ధతిని ఇంకను శ్రేష్ఠతరముగ సంస్కరించవలసిన అవసరము కనబడెను ఆ పనికై సర్ అక్బరు హైదరిగారు పూనుకొని ౧౯౧౦లో మానివేయబడిన హెచ్ సి యస్ తరగతిని పునరుద్ధరించిరి ఈసంస్థయొక్క క్షేమమునకై సర్ అక్బరు హైదరిగారుపడిన, ఇంకనుపడుచున్న శ్రమనుబట్టి సివిలియనులు హైదరిగారికి కృతజ్ఞులని అహమదుల్లాగారు చెప్పిరి

తర్వాత అహమదుల్లాగారు గ్రామోద్ధరణ ప్రాముఖ్యమునుగురించి చెప్పుచునిట్లనిరి "మన ఆనందకరమైన ప్రయోజనమునకై కృషిలను ప్రభుత్వశాఖలు చేసినప్రయత్నములెన్నియో కలవు. కాని ఆట్టిప్రయత్నములన్నిటిని కలిపి, గ్రామప్రజలవరకు వాటిని తేవలెను మనము భూమినేగాక ప్రజలఆత్మలనుకూడ పండించవలెను. సివిలియనులపనులలో గ్రామోద్ధరణకార్యముకంటె ముఖ్యతరమైనదిలేదు ప్రజలతో ఇప్పటికంటె ఎక్కువ సన్నిహితసంబంధముఉన్నచో ఎక్కువ జయముకల్గును

"మనము తాతలకాలమునాటి భావములగు పగవు, అధికారము అనువాటికై పెనగులాడక, సానుభూతి, పలుకుబడి, ప్రేమ అనువాటిలో కార్యసాధన చేయుట నేర్చుకొనవలెను"

ఇట్లు సివిలుసర్వీసువారు ప్రతి ప్రభుత్వోద్యోగమందును ప్రజాసేవకు మంచిపద్ధతులనుగ [illegible] మండవలెనని ప్రోత్సహించి.

"మనము మనకు అప్పగించబడినపనియందు సంపూర్ణశ్రద్ధవహించి ఆనందముతో మీరునివసించ నేర్చుకొనవలెను"

ఇట్లనుచు ఉపన్యసించుచు, "భిన్నశాఖలలో సివిలియనులకు భిన్నమైనజీతములపద్ధతిని తొలగించుటకు త్వరలో ఏదోయొకమార్గము ఆలోచించవలెను" అని అహమదుల్లాగారు "సివిలుసర్వీసు కోర్టు" సభ్యులనుప్రార్థించిరి అన్నిశాఖలలోను ఒకటి జీతములపద్ధతినేర్పరచి భిన్నశాఖలలో సివిలియనుల జీతములలో భేదములచే వారల మనస్సులలో కలుగు ఆందోళనను తొలగించగోరిరి

సివిలుసర్వీసులో క్రొత్తగా ఉత్తీర్ణులైనవారిలను సంబోధించి వారిపూర్వులు వదలిపెట్టినదానిని పూర్తి చేయవలెనని ప్రబోధించి మెహదియారుజంగ్ బహదర్ గారిని యావ్వాగారికి సర్ అక్బర్ గారి పతకమును ప్రసాదింప గోరిరి

మెహిదియార్ జంగ్ గారు, అట్లుచేసి యావ్వాగారి నభినందించి, స్మృతిలోను ఇట్లే వారు విజయములను ఒడయుచుందురుగాక యని ఆశీర్వదించిరి హైదరాబాదు సివిల్ సర్వీసు పరీక్షలో కడతేరుటకే విశేషశక్తి కావలెను. అందులోను ప్రథమముడుగ నుత్తీర్ణుడగుటకు ఇంకను ఎక్కువశక్తి కావలెను

సమ్మట మంత్రివర్యులు హైదరాబాదు సివిల్ సర్వీసులోనివారియగు నవాబ్ రుస్తుంజంగ్ బహదర్, నవాబ్ మహమ్మద్ నవాజుజంగ్ బహదర్ మున్నగు కొందరు సభ్యులను పేరిచి చెప్పి సివిలియనుయువకులు ప్రాణశక్తిని (Personality) వృద్ధిచేసికొనవలెననిరి ఏమనగా, "ప్రాణశక్తియున్నచో అన్నియు ఉన్నట్లే" "జయములో ముప్పాతికవంతుకు ఆదేశకారణము విద్య ఒక పాతికవు మాత్రమే" ఈ ప్రాణశక్తియనునది వేషములోకాదు ఉండునది దేహదార్ఢ్యము మనోదార్ఢ్యము, శీలదార్ఢ్యము-అనునవియే ప్రాణశక్తి హైదరాబాదు సివిల్ సర్వీసులో చేర్చుకొనబడువారలకు యోగ్యతలు ఉండునట్లు చూచుచున్నాము కొంతపరీక్ష కొంతఏరుకొనుట-ఈరెండు పద్ధతులను చాలవివేకముతో ప్రయోగించి తగినవారిని నిర్ణయించుచున్నాము పెద్దయింటివారు [illegible] ముందిటి స్వతంత్రులు [illegible] ప్రదేశముల నుండి యువకులనుగ్రహించి, వైద్య పరీక్ష చేయించి పోటీపరీక్ష చేయించుచున్నాము ఈ పద్ధతిచే ఇప్పుడు హైదరాబాదు సివిలుసర్వీసుకు ఎంతమందిఅవసరమో అంతమంది మాత్రమే గ్రహింపబడుటకు సౌకర్యమైనది ఇదివరకు కాళియగు ఉద్యోగస్థానములసంఖ్య ఎంతయున్నను లెక్కలేకుండ సివిలియనులు తయారగుచుండెడివారు ఇప్పుడు ఎంతకాలములో ఎన్ని ఉద్యోగస్థానములు కాళియగునను సంగతి దృష్టిలోనుంచుకొని తదనుసారము కావలసినంతమందిమాత్రమే గ్రహించబడుచున్నారు

ఇక అన్ని ప్రభుత్వశాఖలలోను సివిలియనులైనవారందరికిని ఒకటేవిధముగ జీతములుండునట్లు చేయగోరిన విషయముపై జవాబిచ్చుచు మెహిదియార్ జంగుగారు వివిధప్రభుత్వశాఖలు భిన్నకాలములలో పుట్టినవనియు, వాటిలో పనికూడ ప్రాముఖ్యతగలదనియు కాబట్టి అన్నిశాఖలలోను సివిలియనుల కందరకును ఒకటేవిధముగ జీతములనేర్పరచుట సాధ్యము కాదనియు చెప్పుచు, ఎట్లైనను సివిలుసర్వీసు అసోసియేషను వారు తమకోరికలను ఏకపత్యముతో ఒక్కమాటగా చెప్పియుండుటనువివేకమని అభినందించిరి.

సివిలియనులను ప్రబోధించుచు ఇట్లుపదేశించిరి:-

"మీరు ఏ ప్రజలకై సేవచేయుచున్నారో, ఎవరు పరిపాలన జరుగుటకు వలయు ధనమంతయు ఇచ్చుచున్నారో, ఆ హైదరాబాదు ప్రజలు మీకు ప్రభువులని జ్ఞాపకముంచుకొనుడు. ఈప్రజలకు భక్తి విశ్వాసములతో సేవచేయుట ద్వారానే మీరు ఈరాజ్యమునకును శ్రేష్ఠతమమైన విధమున సేవ చేయ గలుగుదురు."

మరియు సద్బుద్ధితో, అనగా పరోపకారబుద్ధితోను ఆత్మత్యాగబుద్ధితోను విధి నెరవేర్చుటవల్ల మాత్రమే సివిలియనులు ఉక్కుయంత్రములవలెగాక హైదరాబాదు ఉద్యోగవర్గమునకు శిరోమణులగుదురు- అని నవాబుగారు చెప్పిరి

తుదకు యావ్వాగారిని మరల అభినందించుచు, భవిష్యత్తులో ఈ రాజ్యమునకు పేరుతెచ్చి ప్రపంచఖ్యాతి పొందగల సివిలియనులు ఇంకను ఎక్కువమంది తయారుకాగలరని ఆశించి ముగించిరి

ఉత్సవ నిర్వాహకులచే కృతజ్ఞతావందనసమర్పణ జరిపినపిమ్మట, జిల్లా పోలీసులు జాతీయగీతమును పాడిన తర్వాత అంగరును లేచిపోయిరి

(హైదరాబాదు బులెటిన్)

రాకపోకలు

చీఫుఇంజనీరు, నీటిశాఖ మరియు నిర్మాణశాఖల కార్యదర్శియునగు నవాబు అలీనవాజజంగుబహద్దరుగారు ఔషధసేవ చేయుటకై 3 మెహరు ౧౩౫౫ ఫ సాయంత్రము బొంబాయికివెళ్లిరి వీరిని సాగనంపుటకు ప్రభుత్వపు ఉన్నతోద్యోగులు స్టేషనుకువిచ్చేసియుండిరి

నగరరక్షకశాఖ ఫుట్ బాల్ ఆటగాండ్రలో మహమ్మదు అన్వరుహుసేన్ మరియు అబ్దులు ఖుద్దూసుగార్లు బొంబాయి టోర్నమెంటులో పాల్గొనుటకు వెళ్లుచున్నారు మొదటివారు ఢిల్లీటీముతో మరియు రెండవవారు బెంగుళూరు ముస్లింటీముతోను ఆడగలరని తెలియుచున్నది

ఆర్థికశాఖామంత్రియగు రైట్ ఆనరబుల్ నవాబు సర్ హైదరునవాజజంగు బహద్దరుగారు ౬ మెహరు ౧౩౫౫ ఫ సాయంత్రం రైలులో సికింద్రాబాదు స్టేషనునుండి మద్రాసునకు వెళ్లిరి

విద్యాశాఖ అధ్యక్షులగు ఫాజిల్‌జంగ్ మహమ్మద్ ఖానుగారి కుమారుడగు సర్దారు అబ్దులు సమదుఖాన్ బి ఏ. గారు ౬ మెహరు ౧౩౫౫ ఫ రోజు బొంబాయిమీదుగా ఇంగ్లండునకు విద్యాశిక్షణకై వెళ్లిరి. విద్యాశాఖ ఉన్నతోద్యోగులుని మరియు స్నేహితులును నాంపల్లి, బేగంపల్లి స్టేషనులో హాజరుండిరి

ప్రభుత్వోద్యోగుల మరణములు

ఉపకారవేతనముపై విరమించిన జంగళ్ళశాఖ నాయబునాజం అగు నవాబు యూసఫ్ జంగుగారు చాలా కాలమునుండిరోగపీడితులై ౩వ మెహరు ౧౩౫౫ ఫ రోజుసాయంత్రం మరణించిరి

ఉపకారవేతనముపై విరమించిన మండలాధికారియును, నవాబు ఘనీజంగుబహద్దరుగారి సోదరులునగు నవాబు యూసఫ్ జంగు బహద్దరుగారు ౪ మెహరు ౧౩౫౫ ఫ రాత్రి పరలోకగతులైరి మరుపటిరోజు దహన సంస్కారములు జరిగినవి. ఈసమయమున, గొప్పగొప్ప ప్రభుత్వోద్యోగులు వచ్చియుండిరి.

ఉద్యోగవిషయములు

నగరరక్షకశాఖ ఉపాధ్యక్షులు (నాయబ్ కొత్వాల్) అగు హ్యూబర్టుగాఫుగారు సెలవుపై ఇంగ్లండువెళ్లుటచే, జిల్లా రక్షకశాఖ మదద్గారు అగు మార్వి సయ్యదుగులాంఅఫ్జల్ బి ఏ. హెచ్. సి యస్ గారిని వైస్థానమున నియమించిరి,

హైదరాబాదు సహకారసంఘముయొక్క మేనేజరుఅగు శ్రీయుత మాధవరావు [అన్వరి] గారిని హైదరాబాదు కోఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీలో తాత్కాలికముగ మేనేజరుగా నియమించిరి

చీఫ్ ఇంజనీరు మరియు నిర్మాణశాఖ కార్యదర్శిఅగు నవాబు అలీనవాజజంగు బహద్దరుగారు సెలవుపైవెళ్లినందున ప్రస్తుతము సహాయకార్యదర్శి (నాయబుమోతమదు) యగు షయ్యదు యూసఫలీగారు తమకర్తవ్యములనేగాక కార్యదర్శిగారి పనులనుకూడా నెరవేర్చుచున్నటులను నాయబు చీఫుఇంజనీరు అగు శ్రీయుత సి సి పాల్ గారు చీఫుఇంజనీరింగుపని చూచుచున్నటుల తెలియుచున్నది

న్యాయోపదేశకుడగు [ముఫ్తీకొత్వాలి] నవాబు హాషింయారుజంగుబహద్దరు గారిఉద్యోగకాలపరిమితి తీరినది, కాని. ప్రభుత్వమువారు వారిని ఈసంవత్సరాంతమువరకు పనిచేయుటకు ఆజ్ఞయిచ్చినటుల తెలియుచున్నది.

మెదకుజిల్లా కోశాధ్యక్షులగు శ్రీయుత హరిమస్జీ గాంగా గారి ఉద్యోగకాలపరిమితి తీరిమించుటచే వీరికి ౧౧౫౫లు ఉపకారవేతనము ఇచ్చుటకు ప్రభుత్వమువారు ఆజ్ఞయిచ్చినటుల తెలియుచున్నది

తహశీలుదార్ల మార్పు

౧ లాతూరు తాలూకాధికారియ[illegible] రఫొద్దీన్ సాహెబుగారిని యాదగిరి తా[illegible]పై ౨ యాదగిరితాలూకాధికారియ[illegible] జలుబ్రహీమాన్ గారిని కోడంగలు తాలూకాపై ౩ కోడంగలు తాలూకాధికారియగు సయ్యదు అమీనుద్దీన్ హుసేన్ గారిని బీదరుతాలూకాపై, ౪ బీదరుతాలూకాధికారియగు ఖలీల్లాఖానుగారిని ఆలంపూరుతాలూకాపై, ౫. ఆలంపూరు తాత్కాలిక తాలూకా అధికారియగు శ్రీయుత వి. శేషగిరిరావుగారిని, లాతూరు తాలూకాపై

మెకంజీగారికి బాగైనది

ఇంగ్లండునకు ఔషధసేవకైవెళ్లిన హైదరాబాదు విద్యాపీఠ ప్రొవైస్ ఛాన్సెలరుఅగు డా॥ ఏ హెచు మెకన్జిగారి శరీరము విస్మరించినటులను పూర్తిగ నిమ్మళించిన తర్వాత హైదరాబాదు విజయముచేసెదరనియు తెలియుచున్నది.

మసీదులో హిందువుని శవము

కొన్నిరోజులక్రిందట ఫీరోజుగూడెం మసీదులో ఒకశవము లభించినటుల తెలిసి, బోయినపల్లి పోలీసువారు మసీదునకువచ్చి పరీక్ష చేయగా శవము నిరుద్యోగియను [illegible] హిందువునిదనియు అతడు ఉద్యోగమునకు [illegible] యుండెననియు [illegible] టకై [illegible] తెలియుచున్నది. పోలీసువారు [illegible] లకై పరిశోధించుచున్నారు

నిజాం ప్రభువుగారి రజతోత్సవము జరిగిపోయినదట!

ఆంగ్లేయపత్రికల చిత్ర వర్ణనలు

ఈ ౧౯౩౬వ సం. నిజాం ప్రభువుగారి రజతోత్సవము జార్జి చక్రవర్తిగారి మరణకారణముచే అపుడు జరుగలేదని సంగతియు ఇపుడు దానిని జరుపుటకై ప్రయత్నములు జరుగుచున్నట్లును మనకు తెలియును కాని లండనులో పత్రికలు ఈరజతోత్సవము కీ॥శే॥ జార్జి చక్రవర్తిగారి రజతోత్సవము జరిగినవెంటనే జరిగినట్లు చెప్పుచు అరజతోత్సవము ఎంత వైభవముగ జరిగినదియు వర్ణించుచున్నవి ఎవరికిగాని ఏపత్రికగాని ఇంతవరకు యథార్థము తెలియనిదిఉండుగా అవి అట్లు వ్రాయుట తెలిగించకమానదు.

ఉదాహరణార్థము అంగూష్ట్ స్పెల్ అను లేడి "పీయర్సన్ వీక్లీ" అను పత్రికలో నిజాం ప్రభువుగారినిగూర్చి ఇట్లు వ్రాయుచున్నారు

"కొన్నాళ్ళ క్రిందట జార్జి ప్రభువుగారి రజతోత్సవము తర్వాత తన రజతోత్సవము చేసికొన్నాడు హైదరాబాదు నిజాంగారు ఈ ఉత్సవమును మహావైభవముతో జరుపుకొనిరి. వారు తమనగరము నలంకరించుటకై లక్షలకొలది పౌండ్లను ఖర్చుపెట్టిరి తమనగరమును, ప్రభుత్వభవనములను దీపతోరణములతో నలంకరించుటకై ప్రత్యేకముగ నొకపవర్ స్టేషను కట్టించిరి. మరియు ఆనాగరకులకెల్ల విందులను ఏర్పాటుచేసి తమసామాన్యముచే చూపిరి.

"[illegible] ప్రయాణమై [illegible] ఒక ప్రత్యేక [illegible] బంగారు, వెండిలకంచములును [illegible] ప్రత్యేక సామానులును [illegible]

ఉండియు కేవలమును నివసింపకయుండుట [illegible] పిలిపించిరి. ప్రపంచములో మరెక్కడను నా దర్బారువంటి వైభవపు పేరుగల రాజ్యమున దర్బారు లేదు.

నిజాంగారు ప్రయాణమునకై ప్రయాణముగా ఇంగ్లాండునకు రాలేకపోయినను వారు ఇరువురుకొడుకులును ఇటీవల లండనుకువచ్చి ఆనుభవించిరి వారల వెచ్చములకై ౩౦౦౦౦ పౌనులు ఇవ్వబడినవి

"హైదరాబాదు యువరాజగు బ్రిన్సు ఆజం జాగారు తమతండ్రిగారు తలచుకొన్నచో నేటి ఇంగ్లండువద్దనుండి అప్ఘనిస్థానువరకు వీధులలో ముత్యములను పరిపించగలరని చెప్పిరి ఈవిచిత్రవచనమును ఒకవగలవర్తకుడువిని అయినరాజాగారు ఆదివరకుముందే హైదరాబాదులో తమమిత్రులకై ౨౦౦౦ పౌనుల బంగారు పిగరెట్లుపెట్టెలు కొనియుండుటచే అమాటనమ్మెను

"అసలు హైదరాబాదు నిజాంగారికి వారి కెంతధనమున్నదియు అంతబాగుగా తెలియదు వారి రాచనగరులో ౩౦౦౦౦౦౦౦ పౌనుల విలువగల బంగారు నాణెములును బంగారుముద్దలును దాచబడియున్నవి వారి రాచనగరులో భోజనము చేయువారికి ప్రపంచములో నెక్కడను సాటిలేని బంగారుకంచములలో విందు చేతురు

* * * *

భావనగరుప్రభువు

ఈపత్రికలో ఇట్లు ఒక్క నిజాం ప్రభువుగారినిమాత్రమేగాక ఇతరసంస్థాన ప్రభువుల విషయములను ఇష్టమువచ్చినవిధమున వర్ణించబడినవి

"ఇటీవలనే భావనగర మహారాజాగారు తమప్ప దేశమగు భారతదేశమునకు పోవుటకై లండనునుండి ప్రయాణమైరి వారివయస్సు ౨౪ ఏండ్లు వారు వెళ్లిపోవునపుడుకూడా ౪ మోటరుబండ్లనిండుగ బహుమతులను తీసికొనిపోయిరి.

ఈసంస్థానాధిపతియొక్క ఆదాయము సంవత్సరమునకు ౧౦౦౦౦౦ పౌనులు వారు ఇంగ్లాండునకువచ్చినపుడు వారితోకూడ వారిభార్యయు ఇద్దరు చిన్నకొమాళ్లును వారి ఇద్దరు స్నేహితులును ఇంకను ఇతరసేవకవర్గమునుండెను ఇతర భారతీయసంస్థానాధిపతులవలెనే భావనగరు సంస్థానాధిపతియు వైభవముగా ప్రయాణము చేయుట మంచిపదతియని తలచువారు పారిస్‌లోనుండి ప్రాన్స్ దక్షిణభాగములో ప్రయాణించి ౨౦ గదుల త్రోవలోని దానిని పొందెను తిరిగి కొనిరి"

* * * *

బరోడా మహారాజుగారు

"వారు గొప్పధనికులు వారికి ౩౦౦౦౦౦౦ పౌనుల విలువగల నగలున్నవని చెప్పుదురు జార్జి చక్రవర్తిగారి రజతోత్సవసమయమున వారు వానిలో కొన్నిటిని తమతోకూడ తెచ్చిరి అప్పుడు "దక్షిణదేశతార" అనబడు ప్రపంచమందలి గొప్పవజ్రములలో యెనిమిదవదగు వజ్రమునుగూడ తెచ్చిరి ఏమాత్రము శబ్దము చేయ చేయని బంగారుఫిటింగులుగల మోటరుకారును వారు ప్యారిసులోమాత్రమే వాడిరి

* * * *

ఇట్లు ఇంతదూరము భారత సంస్థానాధిపతుల వైభవములనుగురించి ఏమేమో వ్రాసికొనుచు పోయినవ్యాసకర్త ముగింపులో ఆమాంతము ఈక్రిందిమాటలతో సంస్థానాధిపతులనందరిని క్రిందికి కూలద్రోసినారు

"ఈ భారతసంస్థానాధిపతులు తమనానారకములగు ఆటవస్తులతో అమెరికాదేశపు కోటీశ్వరులనుకూడ దరిద్రులవలె కనబడునట్లు చేయుచున్నారు కాని వారలధనము అధికారము భారతదేశములో బ్రిటిషుప్రభుత్వము యొక్క ప్రతిష్ఠపై ఆధారపడియున్నవి కనుకనే వారలు చక్రవర్తిగారియందు అంతభక్తివిశ్వాసములు కలిగియున్నారు వారి పట్టాభిషేకమహోత్సవమునకు పోగలరు

బీహారు వఱదలకు కారణమేమి?

రాజేంద్రప్రసాదుగారు ప్రవీణులచేత పరిశీలించి విచారణ చేయించగోరుట

పాట్నా ఆగష్టు ౧౨.

బీహారురాష్ట్రమున కలుగుచున్న వఱదలచే ప్రజలు పడరానిపాట్లుపడుచున్నారనియు దీని కారణము తెలిసికొని ప్రభుత్వమువారు శాస్త్రప్రవీణులను నియమింపవలెననియు బాబు రాజేంద్రప్రసాదుగారు ఒక ప్రకటన గావించిరి, భూకంపముకలిగినదాది ప్రతిసంవత్సరము వఱదలువచ్చుచున్నవనియు ప్రతిక్రియను కనుగొనుటకుఅగు ఖర్చుకు ఋణము చేయవచ్చుననియు కూడా ప్రకటించిరి

ముగ్గురు సంస్థానాధీశులు ఢిల్లీలో

భారతదేశములో ప్రముఖ సంస్థానములగు హైదరాబాదు మరియు మైసూరు సంస్థానాధీశులు తమ ప్రతినిధుల ద్వార ప్రదర్శనములను ఢిల్లీకి తీయించుచున్న సంస్థానాధీశులు తమప్రదర్శనము నిమిత్తము ఢిల్లీకి తీయించుకొనుట ముఖ్యమని ఆంగ్లో ఇండియన్ పత్రిక రచయిత యొక్క సలహాపై సంస్థానాధీశులు చలించిపోయినట్లు తెలియుచున్నది. ఈ ఇల్లు కొరకు కొన్ని లక్షల రూపాయలు ఖర్చుచేయవలసియుండును మొత్తముమీద ఈ ఖర్చు సంస్థానములే భరించగలవని తెలియుచున్నది.

భార్యను కొట్టుటకు భర్తకు హక్కులేదు

మద్రాసు హైకోర్టువారితీర్పు

సెషన్సుజడ్జి అభిప్రాయఖండనము

మదరాసు. ఆగష్టు ౧౧

మద్రాసురాష్ట్రములోని మధురజిల్లా ... ణాలోయున్న ఆండిపట్టి గ్రామవాసియగు సు... య్యాగౌండన్ అను నతడు తానుతన భార్యను కొట్టుసమయమున అత్త అడ్డమురాగా ఆమెను కూడా గాయపరచెనని పోలీసువారు గౌండ మపై సెకండు మెజిస్ట్రేటువద్ద చార్జిషీటు సె కండు మెజిస్ట్రేటుగారు విచారణచేసి సెషన్ న్యాయస్థానమునకు మార్చిరి. సెషన్ జడ్జిగారు అస్సెసరుల సహాయముతో ఈదిగువతీర్మానము వ్రాసిరి

"భార్య అవిధేయతగిన, నిర్లక్ష్యముగను చరించునపుడు భర్తకుగలహక్కును సాగించుకొనుటకు తనభార్యను కొట్టెను. తగిలినగాయము లుకూడా స్వల్పములైనట్లు సెషన్ అస్సెసరు లఅభిప్రాయమున తేటపడుచున్నది. ఇంతమాత్రమునకే పోలీసువారు పెద్దచేసి ఛార్జిపెట్టుట యు, దీనిని సత్యమని భావించి సెషన్కువారు ర్పుటయు వింతగాఉన్నది. భార్యాభర్తలు తగవులాడుకొనునపుడు భర్తకు ఆగ్రహముకలిగి కొట్టియుండవచ్చును అప్పుడు అడ్డమువచ్చిన అత్తకుకూడా ఒకదెబ్బ పడియుండవచ్చును ఈఅభియోగమున అత్తగారిని కొట్టినందుకు నేరస్థునకొకరెల కఠినశిక్ష విధించవలెను."

దీని మురాఘా నేరస్థుడు హైకోర్టులో చేయలేదు. కాని క్రింది న్యాయస్థానములతీర్పులు హైకోర్టు న్యాయమూర్తులు పరిశీలించుచున్నపుడు ఈఅభియోగముపై దృష్టిపడెను. వెంటనే న్యాయమూర్తులగు శ్రీయుత పాండురంగారావుగారు మరియు కే. ఎస్. మీనన్ గారు తమఅభిప్రాయముల నిట్లువిశదపరచిరి: —

"సెషన్ జడ్జిగారు తమతీర్పులో చాలాచోట్ల భార్య అవిధేయతగను, నిర్లక్ష్యముగా చరించునపుడు భర్తకు శిక్షించుటకు హక్కున్నటుల నొక్కిచెప్పినందున మేము శ్రద్ధతీసుకొనవలసి వచ్చినది. ఇట్టిహక్కు కావలసియున్నదని సెషన్ జడ్జిగారికి దృఢాభిప్రాయమున్నటుల తెలియుచున్నది భార్యలు భర్తకు ప్రతికూలముగా ప్రవర్తించునపుడు శిక్షించుటకు భర్తలకధికారముగలదని న్యాయక్షేత్రమునుండి ధర్మనిర్వచనమును గావించుట జడ్జిగారికి న్యాయముకాదు. తాజీరాతుహిందు] భారతశిక్షాస్మృతిలో భర్తలకిట్టి అధికారము లెచ్చటను ఉదహరించియుండలేదు. మేము సెషన్ జడ్జిగారి ధర్మశాస్త్రనిర్వచనము సరిగాదని ప్రకటించనియెడల ప్రజలలో చాలా దురభిప్రాయములు ప్రబలును. కావున మేము సెషన్ జడ్జిగారి తీర్పును ఖండించుచు, భార్యలనుకొట్టుటకు భర్తలకు హక్కులేదని ఆతీర్పును ప్రమాణముగ పాటించకూడదని బహిరంగముగా ప్రకటించదలచినాము."

భార్యాభర్తల జగడములో భార్య మరణము

ప్రభుత్వ వైద్యశాలకు ౨ మెహరుగం3ర౫ వాడు ఒకశవము పరీక్షకు తేబడెను. ఈ శవము ఒక హిందూయువతిదనియు, ఆమె అసఫ్ నగరు సమీపములోని మాణిక్యరావుగూడెమున్రాగా మనివాసియనియు ఈ మెకుగ ఈమెభర్తకును జరిగినజగడములో భర్త లాఠీతో కొట్టినందున ఈమె స్మృతితప్పి మరణించెననియు తెలియుచున్నది.

భాయిపరమానంద గారి పత్రికలో కాంగ్రెసు స్త్రీల నింద

క్షమాపణకై ప్రజల ఆందోళన

కాన్పూరు: ఆగష్టు ౧౧

౬-ఆగస్టు ౧౯౩౬-వాటి "హిందూ" అను ఉర్దు దైనికపత్రికలో సత్యాగ్రహములో పాల్గొని, జైలుకుపోయిన స్త్రీలను గూర్చి వ్రాసిన నిందా వాక్యములకై క్షమాపణ తెలుపవలెనని స్త్రీలు గోలపెట్టుచు భాయిపరమానందముగారిని కోరిరి, కాని వారు అంగీకరించలేదు. ప్రజలు వారిని ఉపన్యసించనీయలేదు. దానిపై వారు సభఅధ్యక్షులగు రాయబహద్దురు విక్రమసింగుగారితో సభవిడిచి లేచిపోయిరి. వారువెళ్లినతర్వాత శ్రద్ధానందపార్కులో పండిత బాలకృష్ణశర్మగారి అధ్యక్షతన సమావేశమైనది. "హిందూ"పత్రిక వ్రాతలను ఖండించుచు పండిత రఘునాథ భట్టాగారు కొనివచ్చిన తీర్మానమున ఏకగ్రీవముగా ఆమోదించిరి.

బజారు ధరలు

దడ్డువైరామన్నగారు

(హైద్రాబాదు ఉస్మానుగంజు)

ధాతనామసం|| శ్రావణబ|| బుధవారం

			పల్లా 1కి రు. అ. ప
బక్షీ గోధుములు		,,	౧౬।-౧౭
గోధుములు జెలాల్యా మొ||		,,	౧౬-౧౬।
బియ్యముదొడ్డువి క్రొ|| మొ||		,,	౧౩।-౧౩౫।
,, సానకురాంలు క్రొత్తవి		,,	౧౪౫-౧౬।
,, నాగరాంలు పాతవి		,,	౧౭-౧౮
,, కొశిపచోడీలు		,,	౧౮-౮౫
,,క్రిసాంబారులుకొత్తవి		,,	౧౬౫-౧౭
,,రామసాగరాలుకొత్తవి		,,	౧౪౧-౧౪౫।
,, డిటో పా||		,,	౧౬-౧౭
,, పిచోడీలు		,,	౨౬-౨౭
,, అమర్ సర్ సన్న బియ్యం		,,	౩౬-౪౦
,, మోతిచూరు బియ్యం		,,	౩౬-౩౮
కందులు	పెద్దవి	,,	౯౧-౯౫
కందిపప్పు	పెద్దది	,,	౧౩౫-౧౪
పచ్చపెసలు		,,	౧౦-౧౦।
పచ్చపెసరపప్పు		,,	౧౬-౧౬।
నల్లపెసలు		,	౮౫-౭
మినుములు		,,	౯౧-౯౧౭
మినుప పప్పు		,,	౧౬-౧౬౭
ఉలవలు		,,	౮-౮।
జొన్నలు		,,	౯౫-౧౦
శిరి సెనగలు		,,	౧౨-౧౨।
సెనగలు	కొత్తవి	,,	౧౧౫-౧౧౫౭
వుప్పు		,,	౧౨-౧౨
తవుడు		,,	౩-
పత్తిగింజలు		,,	౭।।
అలచందలు		,,	౯౫-
అనుములు		,,	౭౫-౭
బటాణాలు		,,	౭౫-౯।
తెల్లనువ్వులు		,,	౨౨-౨౩
బెల్లము		,,	౧౦-౧౦।
ఎఱ్ఱ చక్కెర		.	౧౬-౧౭
తెల్ల చక్కెర		,,	౧౨।-౧౨।
వేరుసెనగ	చిన్నవి	,,	౨౦-౨౦౫
పసుపు		.	౧౦-౧౨
మిరప కాయలు		..	౧౬-౨౨
చింతపండు క్రొ|| మొ||		.	౧౭-౨౧
అల్లం	12సేర్లకు మొదలు		౨-౬।
నెయ్యి	40 సేర్లకు		౪౦-౪౨
వుల్లిగడ్డ	పల్లా1కి		౭।-౭౫
యెల్లిగడ్డ	12 సే||		౩-౩౫
వేరు సెనగనూనె			౪।-౪౫
చింతపండు పాతది	పల్లా౧కి		౧౨-౧౩
కుసుములు			౧౦
...వ్వులు			౧౮-౧౮౫
...	పల్లా ౧ కి		౮౧-౮౫
...	,,		౯౧-౯౫
...	,,		౧౦-౧౦౫
...	,,		౧౨-౧౨।
...లు	మణికి సేరు౬		౧౫౭-౧౫
...ము మం||			౨౫-౨।
...	శే|| ౪౦		౧౦-౯౫
...బాలు			౧౬-౧౭
...లు తెల్లవి	,,		౯
...ములు	,,		౯౫-౧౦।
...	,,		౧౫౭-౧౫
...లు	,,		౨।-౨౫
...	౧౦౦ తు||		౬౭౫-౬౭౫
...గారము	తులా౧కి		౪౧౫-౪౧౫।
...ను	,,		౨౮౫౭

క్రొత్తపత్రికల పరిచయము

జనవాణి

ఇదియొక క్రొత్తదినపత్రిక. దీని సంపాదకులు ఆంధ్రలోకమున పేరుగాంచిన శ్రీ పీ శ్రీపాద శర్మ రావుగారు. గత బుధవారముతో ప్రథమసంపుటమున 8 సంచికలైనవి. క్రౌను సైజులో ప్రతిసంచికలో ఎనిమిదిపుటలు ఉండును. పత్రికచూచుటకు రమణీయముగనున్నది. ఈ పత్రికయందు ప్రతిరోజు వచ్చు "అసోసియేటెడ్ ప్రెస్సు" "రాయిటరున్యూస్ ఏజన్సీల స్వదేశవిదేశవార్తలేగాక, ఆంధ్రదేశవార్తలును ఉండును. మరియు ప్రపంచపరిస్థితుల ప్రవాహగతిని బోధచేయుటకై ప్రత్యేక వ్యాసములును వచ్చుచున్నవి. ఇకవార్తలను వేయుటలో అవలంబించఁడిన పద్ధతిని, సంపాదకీయములనుచూడగా, ఈపత్రికకు కాంగ్రెసు శాసనోల్లంఘన విధానముచే సాధించినదంతయు, "సచ్చకపోయినప్పుడంతయు తిరుగఁబడుట"యను శిక్షణమునిచ్చి "దేశమునందలి అమాయకులను, యువకులను, యువతులను కారాగారములకు పంపించిరి" అను అభిప్రాయముకంటె ఎక్కువ అనుకూలమైన అభిప్రాయము అసంగ్రహముడలేనట్లు కనబడుచున్నది. వార్తలయందును, సంపాదకీయములందును తెలుగుభాషనూత్రము తీర్చిదిద్దినట్లు రమ్యముగనున్నది. ఈభాషయు, చీవలకకూడ పత్రిక అందుబాటులోనుండుటకై నిర్ణయింపఁబడిన తక్కువవెలయు (ఒక్కొక్క విడిపత్రిక కాసూమాడు పాయిలు - కాని అన్నమాట) - ఈపత్రికయొక్క విశేషములు.

పత్రికయొక్క సంవత్సరచందా పోస్టుగాక్షవారలకు కాడు రూ ౫-౮-౦లు. నెలచందా రూ ౧-౦-౦ కావలసినవారు "జనవాణి ఆఫీసు ౨/౧౮ హౌంటురోడ్డు, మద్రాసు" వారికి వ్రాయవలెను.

కింగ్సులా వర్తమాని

ఇది ప్రతిగురువారము వెలువారపత్రిక ఇంగుచెన్నపట్టణము మున్నగు బ్రిటిషిండియాలోని ఏడు హైకోర్టులకు సంబంధించినసివిలు [దివానీ] క్రిమినలు [ఫౌజ్దారీ] రివిన్యూ [మాల్గుజారీ] తీర్పులసారములు తెలుగుభాషలో వ్యవహారసులకు సుబోధమగువిధమున ప్రకటించఁడుచున్నవి. ఈపత్రికయొక్క ఆరవసంపుటము ౨౪వ సంచిక మొదలు ౩౦వ సంచికవరకు మాకుచేరినవి ప్రతిసంచికలోను ఇట్టిన్యాయసంబంధవిషయములు ౪ పుటలవరకు ఉన్నవి రెండుపుటలలో కొన్ని చిల్లరవార్తలు ప్రకటించబడుచున్నవి సుమారు నాలుగుపుటలు కోర్టుసంబంధములైన నోటీసులప్రకటనలకుప్రత్యేకించబడుచున్నవి ఈపత్రికయొక్క సంవత్సరచందా టపాఖర్చులతోసహా కల్దారు రు.౩-౦-లు. వలయువారు "కింగుఅండుకంపెనీ విశాఖపట్టణము"వారికి వ్రాసికోవలెను చందాధనము దరఖాస్తుతో పంపవలెను

ఈపత్రిక రాయల్ సైజులో పుస్తకరూపముగనుండుటచే దీనిలో చిల్లరవార్తలకు న్యాయవిషయములతో సంబంధము లేనివాటికి తావీయక, అన్నియు న్యాయసంబంధములైన వార్తలనే ప్రకటించుట పత్రికయొక్క విలువను హెచ్చించగలదని మాఅభిప్రాయము

గ్రంథనిషేధము

ఇండియా ప్రభుత్వమువారు సుభాసు చంద్రబోసుగారువ్రాసిన "౧౯౨౦-౩౪సం॥ లో భారతీయసంకృషి" అను గ్రంథమును సుంకపుశాసనమునసరించి భారతదేశమునకు తీసికొనివచ్చుటకు వీలులేదని నిషేధించిరి ప్రభుత్వమువారికి తెలియకుండా హైదరాబాదులోని కొన్ని ప్రతులు ఛోక్కిచేర్చబడినట్లు తెలిసి పోలీసువారు ఆ ప్రతులకై సోదా చేయుచున్నటుల తెలియుచున్నది

ఆయుర్వేద చంద్రిక

ఇది ప్రతిఇంగ్లీషునెల ౧౫వ తేదినాడు ప్రచురించబడు వైద్యవిషయక మాసపత్రిక దీనిసంపాదకులు శ్రీయుత ధూర్జటి రామకృష్ణయ్యగారు గౌరవ సంపాదకవర్గముకూడ ఒకటిగలదు. సంవత్సరచందా రూ౧-౦-౦ వలయువారు "పి. శి. ఏ. అండుకంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా"వారికి వ్రాసికొనవలెను

ఇది ౧౧వసంపుటము ౩వ సంచిక [జూలై ౧౯౩౪ సంచిక] మాకుచేరినది ఇందు "ఆహారము, నాగరికత" అను సంపాదకీయ వ్యాసములో ముడిబియ్యము, ముడిపెసలు, ముడికందులు ప్రశస్తములనియు మరలో తయారైనవి మంచివి కావనియు బోధించబడినది పిమ్మట లఘువైద్యమంజరియను నొక పద్యగ్రంథము [కర్త జూటూరు లక్ష్మీనరసింహ శర్మగారు] పూర్వసంచిక తరువాయి ప్రకటించబడినది ఆరోగ్యనియమములను వ్యాసములో భోజనవిధులు చెప్పఁబడినవి తర్వాత తులసియొక్క ఉపయోగములును, కొన్ని రసాస్వాదు... క్రమములను, మర్రిచెట్టు ప్రయోజనములును, తేలుకాటుకు చికిత్సయు చదువదగినవి

పరిపూర్ణము

ఇదియొక వేదాంతమాసపత్రిక పమ్మి త్యాగరాయస్వాములువారు దీనిసంపాదకులు పత్రిక సంవత్సరచందా కల్దారురూ ౧-౦-౦ విడిపత్రిక కల్దారు ౧౪ అణా ప్రతిసంచికలోను పరిపూర్ణము బ్రహ్మసూత్రము యోగము, రామనామములను సాఖ్యశీర్షికల క్రింద విషయములు ప్రకటించబడుచున్నవి యోగములో హఠయోగము వరుసగా చెప్పఁబడుచున్నది ... ఎక్కువవిశదముగా బోధించుట ఆవసరమైయున్నది బ్రహ్మసూత్రవిషయమునకూడ బోధ ఇంకను ఎక్కువవిశదముగా నుండుట ఆవసరమైయున్నది ఈపత్రిక వలయువారలు "పమ్మి త్యాగరాయసెట్టి అండ్ సన్సు, నెం ౫ రామానుజకూటవిధి, ప్రాతచాకలిపేట, మద్రాసు" అను అడ్రెసుకు వ్రాయవలెను డెమ్మీసైజులో చిన్నపుస్తకమువలెనుండు నీపత్రికలో సగము భాగములో వేదాంతగ్రంథములపట్టిక అనుబంధముగా ప్రకటించబడుచున్నది.

బాలికల ఉన్నతపాఠశాల
కీ॥ శే॥ ప్రొఫెసర్ ధ్యాకర్వేగారి స్మారకదినము

హైదరాబాదు, ౧-౨-౮-౩౪:—

నేడు మధ్యాహ్నము పాఠశాలావరణమున విద్యార్థినులు, ఉపాధ్యాయోపాధ్యాయినులు సమావేశమైరి వ్యాకరణశిరోమణి శ్రీయుత పి హెచ్ రంగాచార్యులవారి యధ్యక్షతక్రింద సభప్రారంభింపఁబడినది ప్రప్రథమమున నైదునిమిషములు కీ॥శే॥వారియాత్మకు శాంతినొసంగ భగవంతిచేమానసికప్రార్థన జేయఁబడినది.

పిమ్మట శ్రీయుత నారాయణరావుగారు [ప్రధానోపాధ్యాయులు] కీ॥శే॥ ధ్యాకర్వేగారి జీవితమును విపులముగ నుపన్యసించిరి వారు మహిళాలోకమునకు జేసిన సేవను కొనియాడిరి. కీ॥శే॥లు పూనా మహిళా విశ్వకళాలయమునకు ౧౪౦౦౦౦౦ రూప్యములు విరాళమిచ్చిన మహాదాతలుగాన వారినిర్యాణదినమున మనము వారియాత్మశాంతికై దేవుని ప్రార్థించవలెననిరి.

తరువాత శ్రీయుత కె రామమూర్తి పంతులుగారు దేశమున వివిధ విశ్వవిద్యాలయములకు దానములొసఁగిన మహనీయుల జేర్చి ... యుత్తములలో నొకరగు శ్రీధ్యాకర్వేగారు మిక్కిలి గొప్ప దేశసేవకులనియు నట్టివారి సంస్మరించుట విధియనియు జెప్పిరి.

కడపట యధ్యక్షులుపన్యసించుచు, మహాత్ములు పుట్టినప్పుడును, గిట్టినప్పుడును మనకు పర్వమేనయు, అట్టిపర్వములలో గిట్టిన నాటిపర్వము నేడు జరుగుచున్నదనియు, శ్రీధ్యాకర్వేగారు చేసినదానము మిక్కిలి ఉత్కృష్టమైనదనియు అట్టివారు చాలమంది యుండరనియు జెప్పిరి. అట్టిమహిళా లోకవిజ్ఞాన ప్రదాతయాత్మశాంతి కొరకై యిట్టిసభలు జరుపుటావశ్యకమనియు, భగవంతుడు శ్రీధ్యాకర్వేగారియాత్మకు శాంతినొసంగుగాతయనియుజెప్పి సభముగించిరి."

హిందీకై ఇంత ఆర్భాటమేల?

దేశభాషాసమస్య

కే. రామకోటీశ్వరరావుగారు

[త్రివేణిపత్రికా సంపాదకులు]

"గ్రాన్ని యేండ్లనుండి హిందూస్థానభాషా సమస్యవిషయమై వాదోపవాదములు బయలుదేరినవి. ఇప్పుడొకవిధమగు సలహా ఏర్పడినది. దేశమంతటను ఆలోచనాపరులు, హిందూస్థానీ భాష రాష్ట్రాంతరముల వారితో సంప్రతించుటకు పనికివచ్చునని అందరును అంగీకరించుచున్నారు. ఇంగ్లీషుప్రాముఖ్యత క్రమముగా తగ్గిపోవును ప్రతిరాష్ట్రములోని ప్రధానభాష పాఠశాలలలోను, కచ్చేరీలలో, కౌన్సిళ్లలో ఇంచుమించు ప్రత్యేకముగానుపయోగింపబడును.

సుమారు పదిపన్నెండు వరకుండు రాష్ట్రీయభాషలయొక్క అభిరుచి తద్వారా కలుగును. ఇంగ్లీషు, కొందరువ్యక్తుల చేతను, కొలదిసంఖ్యాకుల చేతను, అంతర్జాతీయ సంబంధములవలనే చదువబడును. ప్రతివిద్యాపీఠమునందును, కళాశాలయందును, ఇంగ్లీషుభాష— వాఙ్మయము— చదివించుటకేర్పాటు చేయబడును అన్ని మాధ్యమికోన్నత పాఠశాలలందు నింగ్లీషవసరము లేదు. కాని ఆరాష్ట్రములోని ప్రధానభాషయే విద్యాబోధకముపయోగపడును. ఈప్రకారమేర్పాట్లు జరిగెగాని హిందీ లేక హిందూస్థానము వలన ప్రాంతమెట్టిది? మాతృభాష మరియు హిందూస్థానీ వీనియొక్క పరస్పరస్థానములను నిర్ణయించుటలోనే తప్పుడభిప్రాయము ఉత్పత్తియగుచున్నది హిందీ, హిందూస్థానీయుద్యమము రాష్ట్రభాషలను నాశనము చేయుట యుద్దేశింపబడలేదని గాంధిగారు పలుమారు వ్యక్తపరచియున్నారు. కాని గురువులకు తిరుమంత్రము బోధచేయువారివలె హిందూస్థానీభాషయొక్క పూజారులు శబ్దాపా విషయములో మితిమీరినవాక్యములను ప్రకటించుచున్నారు. వారు హిందూస్థానీని "జాతీయభాష"యని యెల్లప్పుడును మాటించుచుందురు. వారుదానిని ఏడెనిమిదేండ్ల చిన్నపిల్లలకు మాతృభాష పట్టుపడకమునుపే నేర్పించుచున్నారు. వారు పరీక్షలు, పఠనపుస్తకములు, యోగ్యతాపత్రములు, స్నాతకోపన్యాసములద్వారమున హిందీ తెలిసినవారి నధికసంఖ్యాకులనుగా సిద్ధమొనర్చునిరాత్మకమగు యంత్రములను సిద్ధము చేయుచున్నారు. మరియు రాష్ట్రీయభాషనే యెరిగినశ్రోతలకు హిందీలో నుపన్యసించి వారిని తమవర్గము చేసుకొనలేనందని నిందించుచున్నారు. లేదు అల్పీయఘనత చేతను, అధికృతాప్రకటనచేతను రాష్ట్రీయభాషావిజ్ఞానము విరసనము చేతను, ఆంధ్రకర్ణాటకములలో ప్రతిఘటనముత్పత్తి చేసినవారికి ఇది శోచనీయము

హిందూస్థానముకొరకు ఒక సర్వసాధారణభాషను మనమేలకోరుచున్నామనునది ముఖ్యమైన చర్చనీయాంశము నాయభిప్రాయమున భారతదేశైక్యతకు నిదర్శనముగా నుండగలదు విక్యతలో భాషావైరుధ్యముండియేతీరును కనుక అట్టివైరుధ్యమును కాపాడవలసియుండును. రాజకీయములందు రాష్ట్రపరిపాలనమునందు కేంద్రపరిపాలనమునకట్టి సంబంధముండునో యటులే యీహిందీకిని దేశభాషలకును సంబంధముండును ఇంగ్లీషుభాష సామాన్యజనులభాషగా నెన్నటికినికాజాలదు కనుక దానిస్థానములో హిందూస్థానీభాష వివిధరాష్ట్రముల భారతీయులకు వ్యావహారికభాషగా నుండగలదు.

ఐతే కె యం. మున్షీవంటియుత్సాహులు హిందూస్థానీభాషలో యఖిలభారతవాఙ్మయము పెంపొందవలెనని నిర్ణయము చేయుచున్నారు ఇట్టినిర్ణయముయొక్క భావమేమి? ప్రతి భారతీయభాషలోని యుత్తమసాహిత్యమును హిందూస్థానీభాషలోనికి బరివర్తనము చేయుటయే దీనిభావమైన నెవరికిని యాక్షేపణ యుండనేరదు అట్లుగాక సింధు కర్ణాటక, మహారాష్ట్ర మొదలయిన ప్రాంతీయులు హిందూస్థానీభాషలోనే కావ్యములు, నాటకములు, కథలు మొదలగునవి వ్రాయవలసినదియని నిర్ణయించిన మాకు తప్పక యాక్షేపణయేయుండగలదు. హిందూస్థానీ మాతృభాషగాగల పండితులితరభారతీయభాషలను చదువుకొని, వానిలోని యుత్తమవిషయములను తమభాషలోనికి పరివర్తనమొనరించుకొని యభివృద్ధినొందవచ్చును కాని సకలభారతీయపండితులు హిందీభాషలోనే తమ భావప్రకటనము చేసి ఆభాషను వృద్ధిపరచుటకై కోరుటతప్పు. ఈసందర్భములో విజ్ఞానమును రెండుశాఖలను విభజించుచున్నాను 1. జ్ఞానసంబంధమగు వాఙ్మయము ఇందు రాజనీతి, అర్థశాస్త్రము, భౌతికరసాయనశాస్త్రములు చేరును. 2. శక్తిసంబంధమగు వాఙ్మయము ఇందు కవిత్వము, నాటకములు, సతిహాసాములు చేరును ఈనాడింగ్లీషులో రాజనీతిలేక అర్థశాస్త్రము మొదలగువంటి గ్రంథములను వ్రాసినట్లుగా ముందు కాలములో నట్టివానిని హిందూస్థానీలో భారతీయులు వ్రాయుటయూహాసాధ్యము కాని పరిశుద్ధవాఙ్మయములో భారతీయులు తమభావములను హిందూస్థానీలో ప్రకటించుటలేక హిందూస్థానీని ధ్యాసముగా చేసుకొనుటవలన యితర హైందవభాషలయొక్క సాహిత్యాభివృద్ధిని నిరోధించినవారగుదురు హిందూస్థానిలోనికి ఉపయుక్తపరివర్తనములు గూడహిందూస్థానీరానివారికి భారతీయుల సాహిత్యమును వ్యక్తపరచుటకై సహాయపడునవిగా నుండవలెను. ఒకయాంధ్రుడుకాని లేక కర్ణాటకుడుకాని డి యల్ రాయ్ గారి "మేవాడపతనము," టాగూరు గీతాంజలి, మున్షీకథలు తన మాతృభాషలోనే చదువుట కభిలషించును. తనమాతృభాషలో కలయొక్క యభిప్రాయములను హిందీ పరివర్తనములోకన్న విశేషముగ గ్రహించగలడు అదేవిధముగా బంగాలి గుజరాతీ భాషలలోని యుత్తమగ్రంథములు తమభాషలోనికి బరివర్తనము చేసినచో తెలుగునందుగాని, కన్నడమునందుగాని యథాతథముగా నానందింపజేయును ఒకే గ్రంథమును పన్నెండుభాషలలోనికి పరివర్తనమొనర్చుట వ్యర్థప్రయాసమనియు నొక్క హిందూస్థానీలోనికి పరివర్తనమొనర్చి చాలించుకొనుట యుత్తమమనియు వాదించుటసరియైన సమాధానముకాదు. మనము కేవలమొక్క హిందూస్థానీనిగాక అన్నిభాషలను రసవంతములగాచేయ నభిలాష కలవారమగుటచేత నాయాభాషా పండితులాయా రెండితరభాషనేర్చుకొని యాభాషలలోని యుత్తమగ్రంథములను [illegible] భాషలలోనికి మార్చుట సులభమైనపని ఇట్లుచేసినచో ప్రతిభాషయు రసవంతమై ప్రతిభాషలోని యుత్తమవిషయములందరికి స్వకీయమై యుండగలవు. భావికాలమున నీపద్ధతిపైననే యఖిలభారతీయ సాహిత్యము క్రమాభివృద్ధినొందవలెను. ఇట్టియవసరములకై హిందీలోనియొక్క "హంస" [మాసపత్రిక]గాక ప్రభాషకు నొకయుత్తమ ప్రతిక యవసరమైయుండును

సాహిత్యేతర వ్యవహారములకు హిందూస్థానీ నొకసంవత్సరములోపల నేర్చుకొనవచ్చునని యందరు నంగీకరించుచున్నారు. స్వరాజ్యములో ప్రతివిద్యార్థికిని, తాను పాఠశాలను వదలిపోవు సంవత్సరములో హిందూస్థానిని నేర్పించుట యుత్తమము. పదుమూడు, పదునాల్గవ సంవత్సరములో విద్యార్థి తనమాతృభాషను సరిగా నేర్చుకున్నతరువాత అన్యభాషను నేర్పించిన మాతృభాషపై మార్పుకలుగనేరదు. పదుమూడేండ్లలోపల బాలునికిగాని, బాలికకుగాని దమమాతృభాషదప్ప అన్యభాషను నేర్పించుటను నేను సంపూర్ణముగా ప్రతిఘటించుచున్నాను. ఇదివరకే చిఱుతప్రాయములో నింగ్లీషునేర్చుటవలన మనకుకొలదినంత నష్టముకలిగినది. హిందూస్థానీతో నిదే యవస్థ మనము పడకుందుముగాక!

[త్రివేణినుండి యనువాదము]

(గత సంచిక తరువాయి)

ఈ మహాసభవారు అభిప్రాయ పడుచున్నారు

[ఘ] భారతజాతీయ కాంగ్రెసు మహాసభవారు భారతదేశ దాస్యవిమోచనసమస్య ఒక్క (బ్రిటిష్ ఇండియా రాష్ట్ర)ములకేగాక సంస్థానములకును సంబంధించిన సమానసమస్యయని భావించుట వారలకును అవసరమని ఈ మహాసభవారు తలచుచున్నారు

ప్రజాశయబద్ధ ప్రభుత్వము

౧౧ (౩) మహాసభవారు సంస్థానప్రజల కనీసపు కోర్కెలను నిర్వచించుచు ఈ క్రింది తీర్మానమును మరల బలపరచుచున్నది ఈ తీర్మానము మహాసభవారి మూడవ సమావేశములో నామోదింపబడినది

ప్రజాశయబద్ధ ప్రభుత్వసంస్థాపనకగు ఖర్చులను స్వయముగా భరించగల పెద్దసంస్థానములు ప్రత్యేకముగా అట్టి ప్రభుత్వపద్ధతిని వెంటనే స్థాపించవలెననియు, కథియవారు ద్వీపకల్పమునందలి సంస్థానములు దక్షిణ మహారాష్ట్ర ప్రాంతములలోనుండు సంస్థానములు, పంజాబుసంస్థానములు, మున్నగువాటివలె ప్రక్కప్రక్కనుండు చిన్నసంస్థానములు వర్గములుగా చేరి అట్టి ప్రభుత్వవిధానము నేర్పరచవలెననియు ఈ మహాసభవారు కోరుచున్నారు

౨. సంస్థానములలో ఈ క్రింది సంస్కరణములు ప్రవేశపెట్టవలెను —

[క] స్థానిక స్వపరిపాలనముకొఱకును, శాసననిర్మాణముకొరకును, పన్నులు వసూలుచేయుటకొఱకును, సాధారణ పరిపాలనకొఱకును సభ్యులు ప్రజలచే ఎన్నుకొనబడు విధానముపై ప్రజాప్రతినిధి సంస్థలను స్థాపించవలెను

[ఖ] సంస్థాన ప్రభుత్వముల ఆదాయములు శాసనసభలకు తెలియచెప్పవలెను. ఈ శాసనసభలందలి ప్రజలచే ఎన్నుకొనబడిన సభ్యులలో అధికసంఖ్యాకులు వాటిని ఆమోదించినగాని అవి చెల్లరాదు.

[గ] సంస్థానాధిపతికిని అతని కుటుంబమునకును అవసరమగు ఖర్చును శాసనసభవారే నిర్ణయించవలెను. ఈ నిర్ణీతమైనదానికంటె అవసర[illegible] శాసనసభవారిని అడుగవలెను. అం[illegible] నిర్ణయించిన మొత్తమును ప్రతి [illegible]సరములకొకసారి పునర్విమర్శచేయుట[illegible]ము ఉండవలెను.

[ఘ] సంస్థాన ప్రభుత్వపు ఆదాయవ్యయముల సంబంధించిన లెక్కలు నిష్పక్షపాతముగ ప[illegible]క్షింపబడవలెను.

[ఙ] పరిపాలనలో కార్యనిర్వాహకశాఖ (Cxecutive) న్యాయశాఖ (Judicial) విభజించవలెను. న్యాయవిచారణలో సంస్థానాధిపతులజోక్యము సంపూర్ణముగ పోవలెను

[చ] సంస్థానములలో ఉద్యోగములకు సంబంధించిన నియామకములు మున్నగునవి స్పష్టముగా నిర్ధారణచేయబడిన శాసనములకును, నియమములకును లోబడి జరుగవలెను

సిరోహీసంస్థానములో దుష్పరిపాలనము

౧౩. ఈ మహాసభవారు సిరోహీలో ఈ క్రిందిపరిస్థితులు ఉండుటవలన [illegible] దుష్పరిపాలనము [illegible] ఆగ్రహమును ప్రకటించుచున్నారు.

[illegible] సంస్థాన ప్రభుత్వమువారికే వ్యాపారము చేయు హక్కుగలదు.

(ఖ) సంస్థాన ప్రభుత్వమువారు [illegible] క్షేమము [illegible] చేసినారు

(గ) సంస్థానములో [illegible] లాత్కార [illegible] దుష్పద్ధతి సంస్థాన ప్రభుత్వమువారు ప్రోత్సహించుచున్నారు.

[ఘ] సంస్థానోద్యోగము లో [illegible] ప్రబలియున్నారు, ఖైదీలు అన్యాయము

[ఙ] [illegible]

సికారు ఎస్టేటులో దురంతము

౧౨. సికారుయెస్టేటులో వ్యవసాయకులు పన్ను తగ్గించునట్లుచేయుటకును, సాంఘికపరిస్థితులను బాగుచేసికొనుటకును ఉద్యమించుచుండ, ఈ న్యాయమైన ఉద్యమమును సికారుయెస్టేటువారు లాఠీలతోను, తుపాకిగుండ్లతోను అణచుటకు ప్రయత్నించినారు జయపూరు సంస్థానమువారు ఈ దుష్టచర్యను ఆమోదించుటయేగాక సికారుయెస్టేటువారికి వారుచేసిన అమానుషములైన ఘోరకృత్యములలో క్రియచేసి తోడ్పడినారు కోట్టి యీ మహాసభవారు సికారుయెస్టేటుయొక్కయు జయపూరు దర్బారుయొక్కయు, నిజముగా ఈ దురదృష్టవిషయమునకు కారణభూతులైన అధికారులను అప్పిచ్చిన ఇండియాప్రభుత్వముయొక్కయు వైఖరియెడ తమకుగల ఆగ్రహమును రికార్డుచేయుచున్నారు. ఈదురంతములలో బాధపడినవారలకు ఈ మహాసభవారు తమ సానుభూతిని వెల్లడించుచున్నారు,

సేవాసింగ్ జీయొక్క ఆత్మత్యాగము

౧౪ ఈ మహాసభవారు సర్దార్ సేవాసింగ్ తిక్రివాలాగారి శోచనీయమైన మరణముచే తమకు గలిగిన హృదయపూర్వకమగు విషాదమును వెల్లడించుచు, సర్దారుగారిమరణము పాటియాలా జెయిలులో ఎవరికిని బోధపడని పరిస్థితులలో సంభవించినందున, ఈ విషయమునుగూర్చి విచారించుటకు నిష్పక్షపాతమును స్వతంత్రమునుగల ఒక కమిటీని చక్రవర్తిగారి అధికారులు నియోగించవలెను

సంస్థానములలో క్రూరవిధానము

౧౫ సంస్థానములలో అధికారులచే ప్రతి పౌరునికిని ఉండదగిన ముఖ్యములైన హక్కులపై చేయబడు దెబ్బలును, చేయబడు దుష్కృత్యములును ప్రకార్యములును తగదని ఈ మహాసభవారు ఆగ్రహముతో చెప్పుచున్నారు అట్టివాటిలో కొన్ని గొప్పవి ఈ క్రింద తెలుపబడుచున్నవి —

౧. ఖైర్పూరునుండి సర్దార్ వీరుమహమ్మదు ఖాన్ మారిగారిని వెడలగొట్టుటచే వారి అనుచరులు రెండువేలమంది వారితో కూడ లేచిపోయిరి

౨. మాలర్కోట్ల సంస్థానములో వ్యవసాయకులగు న్యాయసమ్మతులైన వారసులున్నను వారలభూములను ఊడగుంజుకొనుట, యుద్ధమునకై ఇచ్చిన అప్పుమొత్తములను పైవర్గ[వ్యక్తిత్వముగానివారల] ఆస్తులను ప్రజాసంస్థల నిధులను వశపరచుకొనుట, భారమైన భూమిపన్ను విధించుట, భూమి విక్రయమును గూర్చియు తాకట్టుపెట్టు విషయమునను నిర్బంధము నేర్పరచుట. సంస్థానాధిపతియొక్క సొంత దబ్బుతో నియోగింపబడిన మేజిస్ట్రేట్లు ద్వారా కార్యములను చేయించుట సర్దార్ జీవసింగున్న, సర్దార్ తుర్లోక్ సింగున్న ఈ మహాసభకు హాజరగుటకు కలాచికివచ్చుచుండగా బ్రిటిషు ఇండియా ప్రదేశములో సంస్థానపు పోలీసులు వారలను కొట్టుట

౩ భావల్పూరు సంస్థానములో జైళ్లలో అమానుషమును, అసహ్యమునునగువిధమున ఖైదీలనుచూచుట, లాహోరునుండివచ్చు ప్రతాప్ మరియుమిలాప్ అను ప్రజాసమ్మతములగు పత్రికలపై నిషేధము, వాక్స్వాతంత్ర్యమును, సభాస్వాతంత్ర్యమును అణచివేయుట

౪ [illegible]యాండి రాజకీయమహాసభను నిషేధించుటయు [illegible] సంస్థానములోని రాజకీయనాయకును వెడలగొట్టుట

౫ రోహ్తా సంస్థానములో ప్రజామండల[illegible]ము చేయువారల పనులు సాగకుండ బాధలు కల్పించుట

౬. ధార్ మరియు రత్లాం సంస్థానములలో నిషేధము

జోధపూరు సంస్థానములో పౌర స్వాతంత్ర్యరక్షణ సంఘ నిషేధము, ప్రజామండలమునకు సంబంధించిన ఏవిషయమునుగాని ప్రకటింపరాదన్న కట్టడి, ఊరేగింపుల నిషేధము అఖండ [illegible] నిషేధము, విద్యా సమ్మేళన [illegible]

౭ కథియవారు సంస్థానములలో మియావాలను వేరుపరిచి [illegible]గా ప్రకటించుట మరియు మాలియా సంస్థానములో వారలను ప్యాసుపద్ధతికిని, పోలీసువిజృంభణలకును లొంగవలసినదని నిర్బంధించుట

౮ జయపూరు సంస్థానములో [illegible] సింగదాసుకు విధించిన తీక్ష్ణమైనశిక్ష

౯ హైదరాబాదు సంస్థానములో భూమిపన్నును, భూవ్యవహారములకు సంబంధించిన అనవసరక్రూర నిబంధనలు, ముఖ్యముగా జాగీరుదారులచర్యలు

౧౦ కపుర్తల జైలులో రాజకీయ ఖైదీలకు సంభవించిన చెడుఆదరణ మరియు ఆసంస్థానములో వ్యవసాయకుల న్యాయమైన కోరికలను మరచుట

౧౧ పాటియాలా సంస్థానములో అవినీతిపాలనము, మితిమీరిన అన్యాయము

మతసహనము

౧౬ ఈ మహాసభవారు భారతసంస్థాన ప్రభువులు మతసహనము ధరింపవలెనని కోరుచు. సంస్థానప్రజలుకూడ ఒకరొకరి మతాచారములయెడ సహనము ధరించవలెననియు, తమ సంబంధములైన ఉత్సవములలో ఎవరివిగాని వ్యాపారము చేయరాదని నిర్బంధించరాదనియు చెప్పుచున్నారు

హిందీఉపయోగము

౧౭. ఈ మహాసభవారు సాధ్యమైనంతవరకు ఈ మహాసభయొక్క కార్యక్రమములను హిందీలోను హిందూస్తానీలోను జరుప తీర్మానించుచున్నారు.

“సింధ్ అబ్జర్వర్” పత్రిక

౧౮ ఈ మహాసభను, సామ్యవాది మహాసభను, కాంగ్రెసు మహాసభాధ్యక్షుడు కరాచికి వచ్చినసందర్భమున జరిగినవిషయములకును సంబంధించినవార్తలను ప్రకటించువిషయములో “సింధ్ అబ్జర్వర్”యొక్క కార్యనిర్వాహకశాఖవారు సంపాదకీయోద్యోగుల స్వాతంత్ర్యమునకు ఏపైనను నిర్బంధములు విధించినందుకు విచారపడుచున్నారు.

సంపాదకీయ శాఖవారి ధైర్య ప్రవర్తనకును పత్రికా మర్యాదను ఉచ్చస్థానమున పోషించినందుకును, ఈకష్ట సమయములో ప్రజలయెడ వారికిగల ధర్మమును నెరవేర్చినందుకును ఈ మహాసభవారు వారిని అభినందించుచున్నారు

నియమావళి

౧౯ పందొమ్మిదవ తీర్మానముచే మహాసభవారు అఖిలభారతీయ దేశీయ రాజ్యలోక పరిషత్తుకు సంబంధించిన నియమావళి నామోదించుచు వాటినమలు చేయుటకు కార్యకారిణీసంఘమునకు అధికారమిచ్చిరి.

కౌన్సిలు

౨౦ ఇరువదవ తీర్మానముచే స్థాయిసంఘమగు కౌన్సిలుయొక్క సభ్యులు ఎన్నుకొనబడినారు ఇందు గుజరాతు, కథియవారు, కచ్ ప్రాంతీయ సంస్థానములపక్షమున ౨౫ మందియు, మధ్యరాష్ట్రసంస్థానముల పక్షమున [illegible] మందియు, రాజపుత్రస్థానముల సంస్థానముల పక్షమున [illegible] మందియు పంజాబురాష్ట్రపుసంస్థానముల పక్షమున [illegible] మందియు దక్షిణ మహారాష్ట్ర సంస్థానముల పక్షమున ౧౫ మందియు, దక్షిణభారత సంస్థానపక్షమున ౪ గురును హైదరాబాదు సంస్థానముపక్షమున ఆర్. వి శర్మ — వామన రామచంద్రనాయక్ — కె యస్ వైద్య (అడ్వొకేటు) — గోవిందలాల్ శివలాల్ పిట్టె అను నలుగురును సభ్యులుగ నెన్నుకొనబడిరి శ్రీయుత అమృతలాలు శేట్ బల్వంతరాయ్ మెహతా, మణిశంకర్ త్రివేది, జయనారాయణ్ వ్యాస్ అనువారలు జనరల్ సెక్రెటరీలు

"తనమాతృభాషాజ్ఞానము లేనివాడు రతియుని ఏమనవలెను? అతనిని భ్రాంతియుడని చెప్పదగదా?"

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

నిజాంరాష్ట్రములో జిల్లాలలోని ఆంధ్రులలో మీవర్తకవృద్ధికి సాధనము? గోలకొండపత్రికలో ప్రకటనము

Vol. 11. | Monday 17—8—1936 | No. 29

త్రిదోషములు

వ్యాసకర్త

డాక్టర్ పి. బి. ఏ. ఆచార్య గారు, ఏ. ఐ. ఏ. వి.

[హైద్రాబాదు ఆయుర్వేద వైద్యసంఘ - ఉపాధ్యక్షులు]

మానవులు-త్రిదోషములు

శాశ్వతముగ వాత్మ పాంచభౌతికేంద్రియముల ద్వారా శరీరమున ప్రవేశించి సమస్తచైతన్యమునకు కారణమగుచున్నది అప్పుడే మానవుడు లేక ప్రాణియేర్పడును అట్టిమానవుడు తనదేహమును సంరక్షించుకొనవలెనో తన జీవితలక్ష్యమును గుర్తించి సాధించుకొనజాలడు కనుక ప్రతివాడును దేహసంరక్షణమునుగురించి తగుజాగ్రత్త గైకొనితీరవలయును అట్లు దేహమును రక్షించుకొనుటకు స్వస్థుడు కొన్ని నియమముల నాచరించుకొనుచు ఆరోగ్యసూత్రము లను గుర్తెరిగి సంచరించవలెను. కనుక స్వస్థుడెట్టివాడో తెలుసుకొందము "సమదోషః సమాగ్నిశ్చ సమధాతు మలక్రియః ప్రసన్నాత్మేంద్రియమనాః స్వస్థ ఇత్యభిధీయతే"

(అష్టా సూ అ)

అనగా —

వాతపిత్త కఫములనెడుమూడుదోషములు శరీరమున నుండవలసిన పరిమాణమును మించకుండుటయు, మనము తిను ఆహారమును జీర్ణింపజేయునట్టి జఠరాగ్నియు ఉండవలసిన ప్రమాణమును కలిగియుండుటయు సప్తధాతువులును ప్రమాణము ననుసరించియుండుటయు, మలము క్రమముగ వెడలుచుండుటయు, సరియైనట్టియు నిర్మలమునగు ఆత్మ, ఇంద్రియములు మనస్సు మొదలగునవి స్వస్వవ్యాపారములను సక్రమముగ నిర్వర్తించుటయు స్వస్థలక్షణములు అంటే ఆరోగ్యము అనబడును. ఇట్టిస్వస్థునకుండవలసిన సమదోషములనబడు త్రిదోషములను గురించి ఇపుడు చర్చించబడును ఈత్రిదోషజ్ఞానము ఆయుర్వేదశాస్త్రమునకంతటికిని మూలాధారము.

త్రిదోషములు

౧. వాతము ౨ పిత్తము ౩ శ్లేష్మము (ఇవిత్రిదోషములు) ఈ త్రిదోషాధారముగనే ఆయుర్వేదశాస్త్రమంతయు వర్ణించబడియున్నది త్రిదోషశబ్దముయొక్క అర్థము ఒక్క ఆయుర్వేదవైద్యుడేకాక ప్రతివారును తెలిసికొనదగినవిషయమే కాని అనేకమందికితత్వము తెలిసియుండదని ఊహించెదను అందు పాశ్చాత్యవైద్యులలో చాలమంది ఈత్రిదోషముల నంగీకరించరు. కారణము ప్రత్యక్షమున కనబడకపోవుటయేయని యనుకొందును

త్రిదోషములపై నాధారపడియున్న సిద్ధాంతమును పూర్వీకులు తమ దివ్యదృష్టిచేత తెలిసికొనియున్నారు. త్రిదోషములకును, శరీరమునకునుగల సంబంధమును వాటిచేష్టలను పూర్వమహర్షులే వివరించియున్నారు ఇట్టి త్రిదోషములనే మూలముగాజేసికొని ఇంతగొప్పశాస్త్రమును వ్రాసియున్నారు ప్రతివ్యాధికిని త్రిదోషములే కారణములని నిర్వచించియున్నారు. త్రిదోషములేని వ్యాధిలేదు త్రిదోషములేని శరీరముండదు త్రిదోషములులేని జీవితెరు ప్రాణమున్న ప్రతిజీవియందును త్రిదోషములు నిర్ణయించియున్నారు శరీరమున సర్వవ్యాపారములును వీనివల్లనే జరుగుచున్నవి వీటివల్లనే పాంచభౌతికశరీరము "ప్రాణి" అని చెప్పబడుచున్నది శరీరమను గృహమునకు స్తంభములవలెనుండు ఈ త్రిదోషములే నమ్మకమును

సమన్వయము

[వాతపిత్తకఫములనబడు యీత్రిదోషములు ప్రతిమానవ శరీరమునందున్న సంగతి ఆయుర్వేదపదార్థమును శరీరమునందున్నట్లు జేయువ్యాపారమున్న అంగీకరించవచ్చును ఇవి త్రిదోష

దమునంగీకరించు ప్రతివారును అంగీకరించెదరనుటకు సందియము లేదు ఇంకదీనిని పాశ్చాత్యవైద్యులు అంగీకరించవలెను కనుక నీత్రిదోషములను ఆంగ్లేయ వైద్యశాస్త్రప్రకారము వేటినిగా నిర్ణయించవలెనో కొంతయాలోచింతము ఆంగ్లేయవైద్యసిద్ధాంతీయులుసర్వనాడులయందును కలుగుసంచలనము నంగీకరించెదరుగదా! అట్టినాడీ మండలసంబంధమగు సంచలనమంతయు వాతమనిన సరిపోవునేమోయనియనుకొందును అట్లే రెండవదగు పిత్తమును చెప్పవలెనన్నచో శరీరమునకు కావలసిన యుష్ణమును కలుగజేయునట్టియు, తద్వారా జరుగవలసిన అన్నజీర్ణవ్యాపారమును రక్తధాతువుయొక్క ఎరుపురంగును పుట్టించుటను మొదలగువ్యాపారములను చేయుశక్తిని పిత్తమనిన సరిపోవునేమో? ఇక శ్లేష్మమనదగు కఫమును గూర్చి చెప్పవలెనన్నచో శరీరసంరక్షణమునుపయోగించుములను ఆంగ్లేయ సాంప్రదాయానుసారము సరిపుచ్చుకొనవచ్చును) (ఈవిషయముపై నాయభిప్రాయమును తెలియవలెనని పలువురు తమతమయభిప్రాయములను తెలుపుదురుగాక)

అట్టి పైమూడుదోషములును మనముభుజించు ఆహారపదార్థములవలనను, మనవిహారాచారములవల్లను చెడిపోవుటగాని బాగుగనుండుటగాని యేర్పడుచున్నది. చెడిపోవుటయనగా వాటికేర్పడినకర్మలను చేయకుండ నున్నపుడే అట్లనుకొనవలెను అప్పుడే వ్యాధులను పుట్టించును సరియగు స్థితిలోనున్నపుడే శరీరమునకు మేలుచేయుచుండును త్రిదోషరహితమైనశరీరముచేష్టావిహీనమై శవమైపోవును శరీరమునందు ప్రతిఅవయవచేతను ఇదియే పనిచేయించుచుండును అందును త్రిదోషములలోను వాతమే సర్వప్రధానము వీలనవ ("పిత్తంపంగు కఫంపంగు పంగవో మలధాతవః వాయునా యత్ర నీయంతే తత్ర గచ్ఛంతి మేఘవత్॥")

అనగా పిత్తకఫములురెండును కుంటివనియు అట్లే మలములు సప్తధాతువులు మొదలైనవన్నియు కుంటివనియు వీటన్నిటిని వాతమే సర్వశరీరము తీసుకొనిపోయి వ్యాపింపజేయునవియు భావము కనుక శరీరమున జరుగవలసిన ప్రతివ్యాపారమునకును వాతమవసరముగనున్నది. కాబట్టి వాతము సర్వప్రధానముగ నెంచబడుచున్నది

వాత,పిత్త, కఫములు మూడింటికిని దోషములనియేగాక ధాతువులనికూడ వ్యవహారముకలదు. "దూషయంతి ధాతూన్ ఇతిదోషాః"అను వ్యుత్పత్తిచే శరీరములో నీమూడును చెడిపోయినపుడు సప్తధాతువులను దూషింపజేయునవగుటచే "దోషములు"అని వ్యవహారము కలిగినది.

తరువాత "స్వస్థావస్థాయాం దేహధారణాత్ ధాతవః" అనుటవలన నీత్రిదోషములును శరీరమునసరియగు స్థితిలోనున్నపుడు శరీరమును ధరించుటనుబట్టి "ధాతువులు"అనికూడ వ్యవహారముకలదు

ఇంక శరీరమును దూషింపజేయునవియు, ధరించునవియు నివియేకదా! ఒకవస్తువే రెండు విపరీతకార్యముల నెట్లుచేయును?అని ఎవ్వరైన నడుగవచ్చును అప్పుడు రోగకారణములైన కొన్ని సూక్ష్మాణువులు ఆచార వ్యవహారములవల్లను, అన్నవిహారములవల్లను శరీరమున ప్రవేశించి త్రిదోషములతో ఏకమై వానినిగాని దేనిగాని రెంటిని, మూటినిగా నిగ్రహించి వైషమ్యమును పుట్టించును అప్పుడవిచెడి శరీరమునకేదోయొకరోగమును పుట్టించును అప్పుడే దోషములగును ఆరోగ్యముగ నున్నపుడు శరీరమున సర్వవ్యాపారముల జరిపించి రక్షించి దేహము ధరించుచుండుటవలన ధాతువనబడును.

పంచభూతములు—త్రిదోషములు

పైచెప్పబడిన త్రిదోషములు వాయ్వగ్నిపృథివి, అప, తేజములనబడు పంచాత్మకములు ఈమూటికిని ఉత్పత్తికారణ పంచభూతములు. అందు ముఖ్యముగ వాయ్వాకాశములవలనను, పిత్తము, తేజమువలను కఫము పృథ్వ్యప్పులవలనను ఆవిర్భవించియుండునని అంగీకరించవలయును కాని బాహ్యప్రపంచమున నీపంచభూతములవలన జరుగు కర్మలకును త్రిదోషముల కర్మలకును చాల భేదము కలదు. ఇవికేవలము శారీరక సంబంధమగు కర్మలను చేయుకొరకైయే యేర్పడియున్నవి.

జీవునియొక్క నిర్మాణ సమయమునందే ఈ మూడును పిండములోచేరి మాసానుమాసికముగా పిండమును వృద్ధిచేయుటకు కారణములగుచున్నవి. అట్టిసమయమునందే దోషమధికముగా నుండునో ఆశిశువున కాప్రకృతియే కలుగుచున్నది. ఇవియెల్లప్పుడును శరీరమును బాగుచేయుటకొరకే ప్రయత్నించుచుండును, ఏవ్యాధిలోనైనను ఈత్రిదోషములను సరియైనస్థితికి తెచ్చుటకు ప్రయత్నించునో వ్యాధి తనంతతానే తగ్గిపోవును సప్తధాతువులలో కొన్నింటితో వీటికి సంబంధముండుటంబట్టి వీటిప్రకోపముతో బాటు ఆయాధాతువులుకూడ ప్రకోపించుచుండును ప్రపంచమున నాడుకలో నున్న మద్రపములకును, త్రిదోషములకును సంబంధము కలదు. వీటిలో కొన్ని త్రిదోషములను [illegible] ప్రకోపింపజేయునవిగ నుండును [illegible] వల్లనే త్రిదోషములు ప్రకోపించి [illegible] గజేయుటగాని [illegible] జరుగుచుండును.

ఇప్పటికి [illegible] [illegible]

Printed and Published by B. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad. Editor K. Balakrishna Reddy.